కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 12, జులై 2026 — 16 పేజీలు



16లో

అభివృద్ధిలో దూసుకుపోతున్న బీర్పూర్







2లో

ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ

రిజర్వేషన్లను తప్పనిసరి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయాలి

గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండరాదు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, పెద్దపల్లి, ప్రభాతవార్త: ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించా రు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణ శ్రీలతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించా రు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పురోగతిని వివరించారు.

గ్రామాల్లో ఎల్ నినో పరిస్థితులపై

అవగాహన కల్పించాలి...

వచ్చేవారం నుంచి గ్రామ సభలు నిర్వహించాలి... కలెక్టర్ చిత్రా మిశ్రా





కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: వచ్చేవారం నుంచి గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి.. ఎల్ నినో పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా,అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎల్ నినో పరిస్థితులు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం (19న) కరీంనగర్ లో పర్యటించనున్నరని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, భూగర్భజల శాఖ అధికారులతో కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్షితో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎల్ నినోను ఎదుర్కొనేందుకు అత్యవసర ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, లోటు వర్షపాతం వివరాలు తెలుసుకున్నారు. మండలంలో సాగు చేసే పంటల వివరాలు, నేల స్వభావం, భూగర్భ జలాలు, వర్షపాతం, వాతావరణ పరిస్థితులు, రైతుల వివరాలు పూర్తి నివేదికలతో సమావేశానికి రావాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

16లో

మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి..

డిప్యూటీ డిఎంహెచ్ఓ..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 13, 14 వార్డులలో గత రెండు నెలల నుండి నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) వార్డులలో చేతబడి, బాణామతి జరుగుతుందని కీడు సోకిందని వార్డ్ ప్రజలందరూ పట్టణం విడిచి జమ్మికుంట పట్టణ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు



ఉండడం పట్టణంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశానుసారం శనివారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ అధ్వర్యంలో ఆబాది జమ్మికుంట 13, 14 వార్డులలో గడపగడపకు చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ హుజురాబాద్ మాట్లాడుతూ చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని, ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్యపరిచారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వార్డ్ కూడలి వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు అందించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కౌన్సిలర్స్ ఎగిత సుజాత అశోక్, మైస శిరీష రవి, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ మహోన్నత పటేల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం సూపర్వైజర్ సదానందం, ఏఎన్ఎంలు సరళ, మంజుల, రాధ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశా కార్యకర్తలు, వార్డ్ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

15 ఏళ్లుగా సేవలు..
ఉద్యోగ భద్రత కల్పించాలి

సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగుల డిమాండ్లతో సీఎం కి పోస్ట్ కార్డులు

కమలాపూర్: ప్రభాత వార్త.15

సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న సమగ్ర శిక్ష, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ పిలుపు మేరకు కమలాపూర్ మండల ఉద్యోగులు ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కమలాపూర్ మండల పరిధిలోని సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగులందరూ తమ డిమాండ్లను రాసిన పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ,15 ఏళ్లుగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న తమకు ఇప్పటికీ ఉద్యోగ భద్రత లేదని వాపోయారు. కనీస టైం స్కేల్ అమలు చేసి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు, వార్షిక ఇంక్రిమెంట్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో చేసిన 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాన్ని వెంటనే చెల్లించాలని, ఉద్యోగులందరికీ వారి అర్హత, సర్వీసు ఆధారంగా క్యాడర్ నిర్ణయించాలని పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ ఉద్యమంలో కమలాపూర్ మండలంలోని సమగ్ర శిక్ష, కేజీబీవీ పాఠశాలల ఉద్యోగులు మల్లిక్, నాగేంద్ర, సుభాష్, స్వర్ణలత, స్వప్న, స్రవంతి, తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



ఆకినపల్లి వెంకటలక్ష్మి చూపు సజీవం.....

ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపిన నేత్రదాత వెంకటలక్ష్మి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణంలోని పాత గ్రేయిన్ మార్కెట్ రోడ్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆకినపల్లి వెంకటలక్ష్మి (70)శనివారం గుండెపోటుతోమృతి చెందారు. ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్ ఇచ్చిన సమాచారం మేరకుసదాశయ ఫౌండేషన్



జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో నేత్రాలను సేకరణ చేసి హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంక్ కు పంపడం జరిగింది.ఆకినపల్లి వెంకటలక్ష్మి నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త ఆకినపల్లి కాశీ విశ్వనాథ్. కుమారులు, కోడళ్ళు, కిషోర్ కుమార్‌భాగ్యలక్ష్మి, కిరణ్ కుమార్‌హర్షిత, కుటుంబ సభ్యులకుసహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, విటికేసి శివానందయ్య , ముత్యాల జగదీశ్వర్ , చిదురాల శ్రీనివాస్ , వంగల రమేష్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమోళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

కోరపల్లిలో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.....

ఆరు నెలలకోసారి ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి.....

ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో, జమ్మికుంట ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం కోరపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహిపాల్, డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆధునిక జీవనశైలి కారణంగా పెరుగుతున్న మానసిక ఒత్తిడి గుండె జబ్బులు, క్యాన్సర్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.శిబిరంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్, ఉపసర్పంచ్ బక్కతట్ల రాజు, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ ఆసియా, ఆదిత్య-అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, పీఆర్‌వోలు రఫిక్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది అనిల్ రావు, మహేష్, శ్రావణ్, రంజిత్, పూజ, సుచిత్ర, శిల్ప, శృతి, రమేష్, సత్యనారాయణతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కమలాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా
కౌడగాని రాజేష్ ఏకగ్రీవ ఎన్నిక

కమలాపూర్: ప్రభాత వార్త.

మండల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పార్టీలకు అతీతంగా పనిచేసేందుకు కమలాపూర్ మండలంలోని సర్పంచులు ఏకమయ్యారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామ సర్పంచులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కమలాపూర్ మండల సర్పంచుల ఫోరం కొత్త అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్ ను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను హనుమకొండ జిల్లా సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి నకిర్త రాజు సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కౌడగాని రాజేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన ప్రతి సర్పంచ్ కి ధన్యవాదాలు. రాజకీయాలకు అతీతంగా మండలంలోని గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాను.



గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, నిధుల విడుదల వంటి అంశాలపై అందరితో కలిసి పోరాడతాం. సర్పంచులందరి సహకారంతో కమలాపూర్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబాల సర్పంచ్ కుమ్మరి కుమారస్వామి, వంగపల్లి సర్పంచ్ నకిర్త రాజు, వెంకటేశ్వర్ల పల్లి సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి, శ్రీరాములపల్లి సర్పంచ్ చిలువేరు ఓదమ్మ మోహన్, నేరెళ్ల సర్పంచ్ జెట్టి నాగలక్ష్మి, సురేష్, కన్నూరు సర్పంచ్ పుల్లూరి శోభారాణి శ్రీనివాస్, కొత్తపల్లి సర్పంచ్ పుల్లూరి రవీందర్రావు, మర్రిపల్లిగూడెం సర్పంచ్ కదురు కవిత తిరుపతి, కానిపర్తి సర్పంచ్ కోడిగుటి చేరాలు, శంభునిపల్లి సర్పంచ్ గువ్వాడ లక్ష్మి, పంగిడిపల్లి సర్పంచ్ వలిగే కళ్యాణి యుగంధర్, ఉప్పులపల్లి సర్పంచ్ ర్యాకం శ్రీనివాస్, దేశరాజుపల్లి సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమార్, ఉప్పల్ సర్పంచ్ మొండెద్దుల రమ నాగరాజు, మాదన్నపేట సర్పంచ్ కత్తి రమేష్, మర్రిపల్లి సర్పంచ్ ఇనుగల రాజు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.

భూ సమస్యలకు చెక్ ధర్మరాజుపల్లిలో
భూ భారతి రీసర్వేపై అవగాహన సదస్సు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

గ్రామాల్లో ఏళ్ల తరబడి రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీసర్వే కార్యక్రమాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ ఆర్డీవో జల కుమారి పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆధునిక సాంకేతికతతో చేపడుతున్న ఈ సర్వే ద్వారా భూమికి సంబంధించి స్పష్టమైన హద్దులు, యజమానుల హక్కులు పకడ్బందీగా నమోదు చేయబడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రతి సర్వే నంబర్ యొక్క హద్దులను శాస్త్రీయ పద్ధతుల్లో (జియోరెఫరెన్సింగ్, డ్రోన్ మ్యాపింగ్ ద్వారా) గుర్తిస్తారని, భూ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా పాత తగాదాలకు తెరపడుతుందని, భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా భద్రత ఉంటుందని వివరించారు. సర్వేకు వచ్చే ప్రభుత్వ అధికారులు, సర్వేయర్లకు రైతులు పూర్తి సహకారం అందించాలని, తమ భూములకు సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందాల శ్రీలత, ఉప సర్పంచ్ రాజ్ కుమార్, తహశీల్దార్ జక్కని నరేందర్, ఎంపీడీవో తూర్పాటి సునీత, సర్వేయర్ వంశీకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శేఖర్, సిబ్బంది విక్రమ్, కిషన్ రావు, వెంకట రత్నం, అనూష, కార్యదర్శి స్వప్న, వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



హరిపురంలో మహనీయుల పేర్లతో బోర్డులు.

ఓదెల, ప్రభాతవార్త:

హరిపురం గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలనే లక్ష్యంతో హరిపురం గ్రామ ప్రవేశ ద్వారాల వద్ద నూతన స్వాగత బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు, గ్రామంలోని 8 వార్డులకు దేశం, సమాజం కోసం విశిష్ట సేవలు అందించిన మహనీయుల పేర్లతో నామకరణం చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామంలోని వార్డులకు వరుసగా ఛత్రపతి శివాజీ నగర్, గాంధీనగర్, రాణీ రుద్రమ నగర్, సర్వాయి పాపన్న నగర్, భగత్ సింగ్ నగర్, సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నగర్, స్వామి వివేకానంద నగర్



పేర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా హరిపురం గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతో పాటు, దేశం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల త్యాగాలు, ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలిచే ఉద్దేశంతో వార్డులకు వారి పేర్లను నామకరణం శేషమని తెలిపారు. గ్రామ ప్రజలు మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఐకమత్యం, సేవాభావం, దేశభక్తితో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హరిపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు ఆసరి మహేందర్, బేరం రాజయ్య, నూనె ఐలేశం, మాకోటి ఓదెలు, బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముప్పు రాకేష్, తుమ్మల లక్ష్మయ్య, తుమ్మల చంద్రయ్య, కాసారపు భిక్షపతి, కాసారపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలి

జూలపల్లి ప్రభాతవార్త :

జూలపల్లి బస్టాండ్ ఏరియాలో సంవత్సరాల తరబడిగా పెండింగ్లో ఉన్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టింది. జూలపల్లి అభివృద్ధిని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, పెద్దపల్లి ఎమ్మెల్యే నిర్లక్ష్యపు వైఖరికని నిరసిస్తూ నినాదాలు చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్మాట్లాడుతూ ఎమ్మెల్యేలు మారుతున్నారని జూలపల్లి ప్రజల తలరాత మాత్రం మారడం లేదని ఆవేదన చెందారు. మూడుసార్లు ఎమ్మెల్యేలు మారినా కూడా జూలపల్లిలో ఏళ్ల తరబడిగా డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని విమర్శించారు..ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా జూలపల్లిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్టాండ్ వద్ద రోడ్డు వెడల్పులోభాగంగా నివాస గృహాల ముందు నిర్మాణాలను కూల్చివేసి ఏడాది గడుస్తోందని దీంతో ఇండ్లలోకి దుమ్ము ధూళి చేరి నరకం చూస్తున్నారని ఈ ఇబ్బందులను దూరం చేయాలని పలుమార్లు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. పోలీస్ స్టేషన్ చౌరస్తాలో జూపిటర్ స్కూల్ ముందు పన్నెండేళ్లుగా కంకర తేలిన శిథిలమైన రోడ్డుతో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని వెంటనే ఎమ్మెల్యే స్పందించి పనులు ప్రారంభించాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన బీజేపీ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం ఏ ఎస్సై లక్ష్మీనారాయణ



ఆధ్వర్యంలో పోలీసులు చేరుకొని ఆందోళనకారులకు నచ్చచెప్పి ఆందోళన విరమింపచేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.బీజేపీ నాయకుడు మల్లెత్తుల అంజి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాట కుల అనిల్,బీజేపీఎం నాయకులు నాగుల అన్వేష్, పొన్నం సంతోష్,ఐల నరేష్,మాటూరి జితేందర్, నాయకులు కొమ్మ ఐలయ్య,కనపర్తి రాజేందర్,కంచి శ్రీనివాస్,బెజ్జంకి రమేష్,పెద్దల్ల ఐలయ్య,దొడ్ల రాజయ్య, కైలాసం వీరయ్య, గుంటి అశోక్,వైద్య లక్ష్మణ్,మేరుగు కనకయ్య,చిలువేరి శివ,చొప్పరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు నాణ్యతపై సింగరేణి ఫోకస్

ప్రతి ఏరియాకు ప్రత్యేక అధికారుల నియామకం

గ్రేడ్‌కు తగ్గట్టే బొగ్గు సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు

ఉత్పత్తి నుంచి డిస్పాచ్ వరకు ప్రతి దశపై నిశిత నిఘా

మూడు నెలల పాటు ప్రత్యేక పర్యవేక్షణకు సీఎండీ ఆదేశాలు

గోదావరిఖని, ప్రభాతవార్త: ...

...రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యమైన బొగ్గు సరఫరాపై సింగరేణి సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. ఉత్పత్తిని పెంచడమే కాకుండా, వినియోగదారులకు ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగానే బొగ్గు చేరేలా సంస్థవ్యాప్తంగా కట్టుదిట్టమైన చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అన్ని ఏరియాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి కీలక ఆదేశాలు జారీ చేశారు. రానున్న మూడు నెలల పాటు ఈ అధికారులు ఆయా ఏరియాల్లో బొగ్గు నాణ్యత, ఉత్పత్తి, డిస్పాచ్, ఉత్పాదకత, పనితీరును నేరుగా పర్యవేక్షించనున్నారు.శనివారం సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో నిర్వహించిన సమీక్షలో సీఎండీ పలు కీలక సూచనలు చేశారు. “సింగరేణి బొగ్గు నాణ్యతే సంస్థకు బ్రాండ్. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదు“ అని స్పష్టం చేశారు. వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రకటించిన గ్రేడ్‌కే అనుగుణంగా బొగ్గు సరఫరా కావాలని, ప్రతి అధికారి దీనిని వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుండటంతో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు భారీగా బొగ్గు సరఫరా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా కార్పొరేట్ స్థాయి అధికారులు నేరుగా ఏరియాలను పర్యవేక్షించే విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఉత్పత్తి నుంచి వినియోగదారులకు డిస్పాచ్ అయ్యే వరకు ప్రతి దశను సమీక్షించి, అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకునే బాధ్యతను వారికి అప్పగించారు. ఈ క్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్)కు సత్తుపల్లి, ఇల్లందు ఏరియాలు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)కు మణుగూరు, భూపాలపల్లి, డైరెక్టర్ (ఫైనాన్స్)కు బెల్లంపల్లి, మందమర్రి, డైరెక్టర్ (ఈ అండ్ ఎం)కు ఆర్జీ1, ఆర్జీ3, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్)కు ఆర్జీ2, నైనీ, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్)కు శ్రీరాంపూర్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలను కేటాయించారు.సమీక్షలో కొన్ని ఏరియాల్లో బొగ్గుతో పాటు షేల్, రాతి పొరలు కలవడం వల్ల నాణ్యత దెబ్బతింటోందని అధికారులు సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వార్షిక కోల్ గ్రేడేషన్ ప్రణాళిక ప్రకారం సీమ్‌ల వారీగా తవ్వకాలు చేపట్టాలని, ప్రకటించిన గ్రేడ్‌కు తగ్గట్టే బొగ్గు ఉత్పత్తి కావాలని ఆదేశించారు.ఓపెన్‌కాస్ట్ గనుల్లో బ్లాస్టింగ్‌కు ముందు బొగ్గు బెంచీలను పూర్తిగా శుభ్రం చేయాలని, రాయి, షేల్ పొరలను బొగ్గుతో కలపకుండా వేరుగా తవ్వి ఓవర్‌బర్డెన్‌లోనే డంప్ చేయాలని సూచించారు. ఫైరీ కోల్ నిర్వహణకు రూపొందించిన ప్రామాణిక విధానాలను అన్ని ఏరియాల్లో తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.అన్ని ఓపెన్‌కాస్ట్ గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో తగిన సంఖ్యలో క్రషర్లు పనిచేసేలా చూడాలని, వాటి నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి ప్లాంటులో రోజువారీ గ్రేడ్‌వారీ డిస్పాచ్ ప్రణాళికను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలని, బొగ్గు నాణ్యతలో ఎలాంటి మార్పులు రాకుండా పర్యవేక్షించాలని సూచించారు.ఉత్పత్తి నుంచి డిస్పాచ్ వరకు ప్రతి దశలో నాణ్యత నియంత్రణకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని సీఎండీ స్పష్టం చేశారు. “సింగరేణి బొగ్గుపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలి. నాణ్యతే సంస్థ ప్రతిష్ఠకు మూలం“ అని పేర్కొన్నారు. ఈ సమీక్షలో సంస్థ డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

సోనం వాంగ్‌చుక్ దీక్ష భగ్నం
హుజురాబాద్‌లో ప్రజా సంఘాల నిరసన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా కోరుతూ గత 21 రోజులుగా ఢిల్లీలో నిరాహార దీక్ష చేస్తున్న మెగసేసే అవార్డు గ్రహీత, పర్యావరణవేత్త సోనం వాంగ్ చుక్ దీక్షను పోలీసులు భగ్నం చేయడం పట్ల శనివారం హుజురాబాద్ పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా



వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో ప్రజల అభిప్రాయాలు తెలపడానికి అవకాశం లేదా అన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా ఢిల్లీలో గత 21 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగ్ చుక్ డిమాండ్ సరైనదని అన్నారు. ఎంతో మంది విద్యార్థుల జీవితాలతో ప్రభావం చూపిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. ప్రజల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం గౌరవించకుండా కనీసం ఆయనతో చర్చలు చేయకుండా ఆయన దీక్షను భగ్నం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కేంద్ర విద్యా శాఖ మంత్రి తో రాజీనామా చేయించి ప్రజాస్వామ్యాన్ని బతికించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో సర్ ప్రక్రియను పరిశీలించిన

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ ఇంచార్జి ప్రణవ్.. బిఎల్ఓ విధిగా ఓటు సవరణ ప్రక్రియ

జమ్మికుంట..క్షేత్ర స్థాయిలో సర్ ప్రక్రియను పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.హుజురాబాద్ ఇంచార్జి ప్రణవ్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్ ప్రక్రియలో పార్టీ నియమించిన బిఎల్ఓ, కో ఆర్డినేటర్లు విధిగా పాల్గొని నిరంతరం సమీక్ష జరపాలని కరీంనగర్ సుడా చైర్మన్, హుజురాబాద్ సర్ ఇంచార్జి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల



ప్రణవ్ కోరారు. శనివారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల, సైదాబాద్ గ్రామాల్లో సర్ కార్యక్రమంపై క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లతో ముచ్చటించారు. ఓటు నమోదు చేసుకునే క్రమంలో ఏదైనా సమస్యలు ఏర్పడుతున్నాయా అని ప్రశ్నించారు. ఏదైన సమస్య ఉత్పన్నం అయినప్పుడు సంబంధిత బిఎల్ఓ లేదా బిఎల్ఓ అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు. ఎన్నికల కమిషన్ పొడిగించిన సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఓటరును మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్, వైస్ చైర్మన్, మండల, పట్టణ అధ్యక్షులు, సర్ కో ఆర్డినేటర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల మౌలిక వసతుల పరిశీలన

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని స్థానిక అంగన్వాడి కేంద్రాలతో పాటు భీమారం సెక్టార్‌లోని వల్లంపెల్లి, కల్వకోట అంగన్వాడి కేంద్రాలను ప్రాజెక్టు సీడీపీఓ జయప్రద శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల పనితీరు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, భవనాల నిర్వహణ, ఇతర మౌలిక వసతులను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సర్పంచలు సట్ట భూమేష్, గుగ్గిళ్ల రమేష్ గౌడ్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వి. తార, ఏఈ జి. శివానితో కలిసి మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు టిహెచ్‌ఆర్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఇళయ చంద్ర, సూపర్‌వైజర్లు మమత, షైనీ మాథ్యూ, భాగ్యలక్షి మ్మ, అంగన్వాడి టీచర్లు శారద, స్వప్న, బాలభారతి, సుమలత, పద్మ, గ్రామ పెద్దలు, తల్లులు, చిన్నారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామంలో డాక్టర్ రఘు గ్రామస్తులకు అన్నదానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



తెలంగాణ రక్షణ సేనలో చేరనున్న సందర్భంగా మండలంలోని కల్లూరు , ప్రజా వైద్యుడు డాక్టర్ రఘు చిట్నేని తన స్వగ్రామంలో ఆత్మీయంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్నేహితులు, అభిమానులు, కార్యకర్తలు, పెద్దలను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం గ్రామ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత గ్రామస్థులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, “నా జీవితంలో ఎంత ఎదిగినా నా సొంత గ్రామానికి ఎప్పుడూ రుణపడి ఉంటానని, జూలై 19న కోరుట్లలో జరిగే ఖిపాంచజన్య సంకల్ప సభఖి నేపథ్యంలో స్వగ్రామ ప్రజలను ఆప్యాయంగా కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మీ అందరి ఆశీర్వాదం, ఆదరణ ఎల్లప్పుడూ నాకు బలాన్నిస్తాయన్నారు.

ఎల్‌నినో నేపథ్యంలో ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి

భీమారం, ప్రభాతవార్త:

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరం ఉండే పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య సూచించారు. భీమారం మండలం ఒడ్డాడ్ గ్రామంలో సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాధార వ్యవసాయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని, నేల స్వభావానికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ఎంచుకోవడం వల్ల పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు వర్షాభావం వల్ల కలిగే పంట నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మంతెన రాజేందర్, దండికం మోహన్, సురకంటి మోహన్ రెడ్డి, జగిడి గంగారెడ్డి, మ్యాకల గంగాధర్, జగిడి శంకర్, చంటి తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు ఆర్థిక లావాదేవీలపై పూర్తి అవగాహన కల్పించాలి

సెర్ప్ ఏపీడీ సునీత

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులకు పొదుపులు,అప్పుల నిర్వహణతో పాటు ఆర్థిక లావాదేవీలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా సెర్ప్ అదనపు ప్రాజెక్టు అధికారి పి.సునీత పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం లో నిర్వహించిన రెండవ బ్యాచ్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆర్సీఈటీ ద్వారా గ్రామీణ మహిళలకు ఉచితంగా వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి నైపుణ్యాలను పెంపొందిస్తున్నట్లు తెలిపారు.మహిళలు సొంతంగా ఉపాధి యూనిట్లను నెలకొల్పుకుని ఆర్థికంగా ఎదిగేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.శిక్షణ పొందిన సీఆర్పీలు గ్రామాల్లోని మహిళలకు ఆర్థిక విషయాలపై సరైన అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం జిల్లా ప్రాజెక్టు అధికారి ఎస్. రమేష్ మాట్లాడుతూ,జిల్లాలోని ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున సీఆర్పీలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.వీరంతా రాబోయే వారంలో ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో పర్యటించి,మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఏపీడీ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు, శిక్షణ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్సీఈటీ డైరెక్టర్ బాపు,జిల్లా ఐబీ ఏపీఎం వి. గంగాధర్,సిబ్బంది శ్రీధర్,హరీష్‌లతో పాటు తొమ్మిది మండలాల సీఆర్పీలు పాల్గొన్నారు.

తుంగురులో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వంద శాతం ఓటర్ల నమోదుకు పిలుపు!

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగురు గ్రామంలో శనివారం నిర్వహించిన ఖిళీఖిళి (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమ సరళిని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు, జాబితా సవరణ ప్రక్రియను పర్యవేక్షి స్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఒక శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ఉండేలా శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. 2002లో బీర్పూర్ ప్రాంతం గతంలో బుగ్గారం నియోజకవర్గంగా ఉండేదని గుర్తు చేస్తూ, ప్రజలెవరూ ఓటు నమోదు విషయంలో నిరక్ష ్యం చేయవద్దని కోరారు. ఇప్పటికే గ్రామాల్లో ఇంటింటికీ గణన పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ సర్వేలో 100 శాతం నమోదయ్యేలా గ్రామ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా స్థానికంగా ఉండని (నాన్ లోకల్) ఓటర్ల వీకెండ్ సందర్భంగా ఊరికి వచ్చినప్పుడు వారి వివరాలను త్వరగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. నిర్దేశిత గడువు కంటే ముందే ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి బూత్ లెవెల్ ఏజెంట్లు , బూత్ లెవెల్ అధికారులు బి ఎల్ ఓ లు పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు. బీర్పూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు గ్రామాల్లో ఖి సర్ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్ రావు,పాక్స్ చైర్మన్ నవీన్ రావు, మండల ప్రెసిడెంట్ నారపాక రమేష్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, బూత్ స్థాయి అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయండి

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రజల ఆశయాలు, తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక న్యాయ సంకల్పంతో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేనలో ఆదివారం చేరనున్న సందర్భంగా కోరుట్లలోని కావేరీ గార్డెన్స్ లో జరిగే “పాంచజన్య సంకల్ప సభ“ను విజయవంతం చేయాలని డాక్టర్ రఘు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు, అభిమానులు, యువత, మహిళలు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, ఆశీర్వదించాలన్నారు. 25 ఏళ్లుగా ప్రజా వైద్యుడిగా మీ కుటుంబ సభ్యుడిగా సేవ చేసే అవకాశం నాకు లభించిందని, ఇప్పుడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం మరింత విస్తృత స్థాయిలో ప్రజాసేవ చేయాలని సంకల్పించానన్నారు. ఈ ప్రయాణంలో మీ ఆశీర్వాదం, ఆదరణ, భాగస్వామ్యం నాకు ఎంతో అవసరమన్నారు.

మన్నెగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా గోరింటాకు పండుగ

భీమారం, ప్రభాతవార్త:



ఆషాఢ మాసం సందర్భంగా భీమారం మండలం మన్నెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గోరింటాకు పండుగను విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. తెలుగు సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గోరింటాకు పండుగలో విద్యార్థినులు పాల్గొని ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థినులు గోరింటాకు ప్రాముఖ్యత, ఆషాఢ మాస విశిష్టత, తెలుగు సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకుని ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం కూడా విద్యలో భాగమేనని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్నాధుని కృపతో సమృద్ధిగా వర్షాలు పడాలి ఎల్ నీ నో ప్రభావం త్వరగా తొలగిపోవాలి

ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో పార్కు దగ్గర ఏర్పాటు చేసిన జగన్నాథ రథ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు సమిండ్ల శ్రీనివాస్,శివ కేసరి బాబు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథ స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న డా. బోగ శ్రావణి

సారంగాపూర్ ప్రభాత వార్త :



సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ భూదేవి లీలాదేవి సమేత జగన్నాథ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, రేచపల్లి జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి సారంగాపూర్ మండల అధ్యక్షులు రెంటం జగదీష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, మండల ప్రధాన కార్యదర్శులు బాస నాగేందర్ కంచర్ల శివకుమార్ . వెంకటేష్, దండుగుల వంశీ, వినోద్, నర్సయ్య, బాలు, తిరుపతి, కృష్ణ, ఆకుల తిరుపతి, లక్ష్మారెడ్డి, కొమురయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

పశు వైద్య సేవలు నిరంతరం అందిస్తున్నాం

కోతుల బెడదతో పశు వైద్యశాల డోర్లు వేస్తున్నాం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ ప్రాథమిక పశువైద్య కేంద్రం పరిధిలోని పశువైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండి అందిస్తున్నామని పశువైద్య సిబ్బంది శనివారం తెలిపారూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు వైద్య శాఖ పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో పశువులకు గొరైలకు వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్స్ జరగడం వలన మార్నింగ్ వచ్చి కల్లెడ పీవీ సి పరిధిలోనుండి మందులు తీసుకొని పోవడం జరుగుతుంది అన్నారు. ఇన్చార్జి డాక్టర్ కూడా నిరంతరం సేవలు అందిస్తున్నాడు వ్యాక్సినేషన్ జరుగుతున్న సందర్భంలో రైతులు పశువైద్య సేవలకు ఫోన్ చేస్తే అందుబాటులో ఉంటున్నాము ఎవరైనా అత్యవసర చికిత్సల కొరకు పశువైద్యాధికారికి కానీ ఇతరాత్ర సిబ్బందికి కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి పశువైద్య చికిత్సలు నిరంతరం అందిస్తున్నాం అన్నారు. ముఖ హాజరు ఉంటుందని వ్యాక్సినేషన్ జరుగుతున్న సమయంలో ప్రాథమిక పశువైద్య కేంద్రానికి కిటికీలు పెద్దగా ఉండటం వలన కోతులు దూరి ఫైళ్లను మందులను అస్తవస్తం చేయడం వలన జాగ్రత్తల కొరకు పశువైద్యశాలకు తాళం వేసి పోవడం జరుగుతుంది అన్నారు. వ్యాక్సినేషన్ వేసుకుంటూ,రైతులకు నిరంతరం సేవలు అందిస్తున్నాం అన్నారు.

హత్య బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే

కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం డబ్బుతిమ్మయిపల్లి గ్రామానికి చెందిన కాంపెల్లి హన్మయ్య ఇటీవల హత్యకు గురైన ఘటన నేపథ్యంలో, చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా హన్మయ్య కుటుంబ సభ్యులను కలిసి వారి బాధను తెలుసుకుని, సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, తాను ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ అవసరాల నిమిత్తం రూ.10,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హన్మయ్య కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు నా పోరాటం కొనసాగుతుంది. ఈ కేసులో ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా దర్యాప్తు చేపట్టి నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాను. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత, ప్రజాప్రతినిధిగా నా బాధ్యత కూడా అని పేర్కొన్నారు. అధికారులు ఈ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వేగంగా విచారణ పూర్తి చేసి, నిందితులకు తగిన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అదే విధంగా మండలంలోని అప్పారావుపేట గ్రామానికి చెందిన గుడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి మాధవ రెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే సత్యం పరామర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

అక్రమ మైనింగ్ సహజవానరుల దోపిడి అరికట్టాలి

సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ గుట్టల్లో విచ్చలవిడిగా జరుగుతున్న అక్రమ మైనింగ్, సహజ వనరుల దోపిడీపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ఓ లేఖ రాశారు. జిల్లాలో పర్యావరణ సమతుల్యత దెబ్బతినేలా సాగుతున్న అక్రమ తవ్వకాలను నిలువరించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణే ధ్యేయంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంటే, మరోవైపు జగిత్యాల జిల్లాలో పురాతన గుట్టలను ఇష్టారాజ్యంగా తవ్వి పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నారని జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా జగిత్యాల మండలం పరిధిలోని నర్సింగాపూర్, తాటిపల్లి, మొరపల్లి, జాబితాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లోని గుట్టలతో పాటు, రాయికల్ మండలం కిష్టంపేట గుట్టల్లో అక్రమ మైనింగ్ విచ్చలవిడిగా సాగుతోందని ధ్వజమెత్తారు. గత దశాబ్ద కాలంలో గూగుల్ మ్యాప్స్ ద్వారా 2014 నాటి పరిస్థితిని, నేటి ఉనికిని పరిశీలిస్తే గుట్టలు ఏ మేర మాయమయ్యాయో, పర్యావరణానికి ఎంతటి చేటు జరిగిందో స్పష్టంగా అర్థమవుతుందని ఆయన వివరించారు. జగిత్యాల పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు మట్టి అవసరాలు ఉంటే, అందుకు ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉన్నాయని లేఖలో సూచించారు. జగిత్యాల పట్టణానికి ఇరువైపులా ఉన్న కరీంనగర్ రోడ్, కోరుట్ల రోడ్డు పరిధిలోని ఎస్.ఆర్.ఎస్.పి వరద కాలువ తవ్వకం వల్ల వందలాది ఎకరాల్లో మట్టి నిల్వలు పేరుకుపోయి ఉన్నాయని తెలిపారు. రాబోయే దశాబ్దాల కాలం పాటు వాడుకున్నా తరగని స్థాయిలో అక్కడ మట్టి అందుబాటులో ఉన్నప్పటికీ, మైనింగ్ నిబంధనల ప్రకారం ఆ వనరులను వినియోగించుకునే ప్రయత్నం అధికారులు చేయడం లేదని ఆరోపించారు. సహజ వనరులను కాపాడాల్సిన కొందరు ప్రజాప్రతినిధులే స్వయంగా రంగంలోకి దిగి అక్రమ తవ్వకాలను ప్రోత్సహిస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా ప్రొక్లైన్లు, టిప్పర్లతో రాత్రింబవళ్లు మట్టిని తరలిస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. స్థానిక అధికారులు ఈ వ్యవహారంలో చూసీచూడనట్లు వ్యవహరించడం వల్లే అక్రమార్కులు యథేచ్ఛగా రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఈ అక్రమ మైనింగ్ వ్యవహారంపై గతంలో పలుమార్లు ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఎలాంటి పురోగతి లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. ఇది మైనింగ్ శాఖ నిర్లిప్తతకు, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు పర్యావరణాన్ని కాపాడటంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా ప్రజల భవిష్యత్ అవసరాలు, ప్రకృతి వనరుల రక్షణను దృష్టిలో ఉంచుకుని అక్రమ మైనింగ్‌కు తక్షణమే అడ్డుకట్ట వేయాలని, మైనింగ్ మాఫియాపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈసిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..

జగిత్యాల పట్టణంలో ప్రభుత్వం నిషేధించిన ఈసిగరెట్లను అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు 27,500 రూపాయల విలువైన 11 ఈసిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకుంట చెరువు ప్రాంతంలో నిషేధిత ఈసిగరెట్లు విక్రయిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీనితో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచనలతో జగిత్యాల జిల్లా సిసిఎస్ పోలీస్ టీం జగిత్యాల టౌన్ ఎస్ఐ ఎం.సుప్రియ తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇద్దరు పంచుల సమక్షంలో అక్కడ తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితులు జగిత్యాల పురానిపేటకు చెందిన మహమ్మద్ అబ్దుల్ వహీద్ జమీల్, ఇస్లాంపుర్‌కు చెందిన మహమ్మద్ ఫహద్ గా నిర్ధారణ అయ్యింది. తాము నిషేధిత ఈసిగరెట్లను విక్రయిస్తున్నట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. వారి వద్ద నుండి ఈసిగరెట్లను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వం నిషేధించిన ఈసిగరెట్ల కొనుగోలు, విక్రయం, నిల్వ లేదా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఇలాంటి విషయాలు తెలిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా డయల్100 ద్వారా గానీ పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు గణిత సామాగ్రి వితరణ

గణపురం, జూలై 18, ప్రభాతవార్త,



గణపురం మండలం ధర్మారావుపేట పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గణితం పట్ల ఆసక్తి పెంపొందించేందుకు గణిత ఉపాధ్యాయుడు పాశం బాపు స్వంత ఖర్చుతో సుమారు రెండు వేల రూపాయల విలువ చేసే గణిత సామాగ్రిని అందజేశారు. గణితం అంటే భయం పోయి, సులభంగా అర్థమయ్యేలా చేయాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వీరన్న మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం స్వయంగా ముందుకు వచ్చిన పాశం బాపు సేవలను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాస్, కుమార స్వామి, శంకర్, శ్యామల, పాశాబి సురేష్, ఉపాధ్యాయులు బిల్ల రఘునాథ్ రెడ్డి, శివ శంకర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

పుష్కరాల జరిగే జిల్లాల ఎస్పీలతో డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్ వీడియో కాన్ఫరెన్స్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రానున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర సేవలపై ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, జిల్లా ఎస్పీలను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో గోదావరి పుష్కరాల జరిగే జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాల భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా డీజీపీ (లా అండ్ ఆర్డర్) గ మాట్లాడుతూ.. పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన సంఖ్యలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యేక ట్రాఫిక్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, గల్లంతయ్యే వారిని గుర్తించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. నదిలో స్నానాలు జరిగే ప్రాంతాల్లో ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, ఈతగాళ్లు, విపత్తు నిర్వహణ బృందాలు, అగ్నిమాపక, వైద్య శాఖలతో సమన్వయం పెంచి అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలని అన్నారు. పుష్కర ఘాట్లు, ప్రధాన కూడళ్లు, పార్కింగ్ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, అవసరమైన చోట డ్రోన్ నిఘాను వినియోగించాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సూచనలు అందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం పెంచుకుని భక్తులకు సురక్షి తమైన, ప్రశాంతమైన వాతావరణంలో గోదావరి పుష్కరాలు నిర్వహించేందుకు పోలీసు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, రామ్ నరసింహ రెడ్డి, సురేష్ బాబు, ఎస్.ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.



బ్రహ్మర్షి పత్రీజీ సినిమాను ఆదరించాలి

సినిమా నిర్మాత భరత్‌కుమార్ అంకతి



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : ధ్యాన గురువు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన సినిమాను ప్రజలు ఆదరించి విజయవంతం చేయాలని తెలంగాణ సినీ నిర్మాత భరత్‌కుమార్ అంకతి కోరారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ధ్యాన పిరమిడ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా ఆదివారం విడుదల కానుందని తెలిపారు. మెట్‌పల్లి సాయికృష్ణ థియేటర్‌లో ఉదయం 8 గంటలకు ప్రత్యేక ప్రదర్శన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి ధ్యానం యొక్క గొప్పతనాన్ని పరిచయం చేసిన బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. గురువుల చరిత్రలు, వారి జీవితాలు, బోధనలు, సమాజానికి చేసిన సేవలను తెలుసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భరత్‌కుమార్ అంకతి పేర్కొన్నారు. మహనీయుల సందేశాలను తెలుసుకుని ఆచరించడం ద్వారా మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడవచ్చన్నారు. అలాగే చిన్న సినిమాలను ఆదరించడం ద్వారా కొత్త ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. నూతన దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణుల కృషిని ప్రేక్షకులు ప్రోత్సహించాలని కోరారు. ప్రేమ, భావోద్వేగాలు, కుటుంబ విలువల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రాన్ని అందరూ వీక్షించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సినిమా నటులు అరె రమేష్, కోటగిరి అశోక్, పిరమిడ్ మాస్టర్లు కొబ్బజి లక్ష్మి నర్సయ్య, గుమ్మాల తిరుపతి పాల్గొన్నారు.

పిల్లల అభ్యసనంలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి.



మెట్‌పల్లి, ప్రభాతవార్త: పిల్లల అభ్యసనంలో వారి తల్లితండ్రులు భాగస్వాములు కావాలని, పాఠశాల నుండి విద్యార్థి ఇంటికి చేరుకున్నాక తమ పిల్లల అభ్యసన ప్రక్రియను పరిశీలించాలని ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం శనివారం నిర్వహించారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ..మీ పిల్లల అభ్యసనంలో తల్లిదండ్రులు విధిగా భాగస్వామ్యం అయి,వ్యక్తి గత శ్రద్ద వహించాలని పేర్కొన్నారు.అలాగే వారిచే ఆరు రకాల వాగ్దానాలు చేయించడం జరిగింది.అందులో భాగంగా ప్రతి రోజు పాఠశాలకు పంపిస్తాను , పాఠశాలకు రాకపోతే ఉపాధ్యాయుడికి తెలియజేస్తాను,ప్రతి రోజు పాఠశాల లో ఏమీ జరిగిందో అడుగుతాను, ప్రతి రోజు ఇంటి వద్ద చదివిస్తాను,ప్రతి పి.టి. ఎమ్. సమావేశానికి హాజరై మా పిల్లల చదువు, ప్రవర్తన పై చర్చిస్తాను, నెలకు ఒకసారి పాఠశాలకు వెళ్లి పిల్లవాడి పురోగతి గురించి ఉపాధ్యాయులతో వ్యక్తిగతంగా చర్చిస్తాను అని ప్రామిస్ చేయించడం జరిగింది.అంతే కాకుండా విద్యార్థుల నైపుణ్యాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం జరిగింది.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తప్పనిసరి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయాలి

గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండరాదు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

ఐడీఓసీలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త: ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణ శ్రీలతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు. అలాగే గురుకులాలు, సంక్షేమ, గిరిజన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, మోడల్ పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ఉపాధి కల్పన కార్యాలయం, వారధి సొసైటీ ద్వారా ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసే అన్ని ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రిజర్వేషన్ విధానాన్ని పారదర్శకంగా అమలు చేసి, అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో మాట్లాడి ఎస్సీ, ఎస్టీ బాధితుల పరిహారానికి సంబంధించిన 50 శాతం నిధులను విడుదల చేయించినట్లు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఓవర్సీస్ విద్యా పథకం, ఎస్సీ, ఎస్టీ బాధితుల పరిహారం, గురుకుల విద్యాసంస్థలకు సంబంధించిన పెండింగ్ నిధులు ఎంత ఉన్నాయో పూర్తి వివరాలను వెంటనే కమిషన్‌కు సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రితో సమావేశం నిర్వహించనున్నందున, పెండింగ్‌లో ఉన్న అన్ని నిధుల విడుదల అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి, మిగిలిన నిధులన్నింటినీ విడుదల చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలోని గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు), మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా లేకుండా పూర్తి విద్యార్థి సామర్థంతో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీలో ఎస్సీ,ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్లను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంలిలికింద ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి, నిబంధనల ప్రకారం సత్వర విచారణ నిర్వహించి ఛార్జిషీట్ దాఖలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిజమైన బాధితులకు చట్టబద్ధంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కమిషన్ సూచించిన మేరకు పెండింగ్ నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నిర్ణీత సమయంలో కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. విద్య, ఉపాధి, సంక్షేమం, జీవనోపాధి, గురుకుల విద్యాసంస్థల బలోపేతం, ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు,కుసుం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్, ఆర్డీవోలు,బి.గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్,ఏ సి పి మదత రమేష్ , జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డివిఎస్ మూర్తి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య , బొంకూరి మధు, మైస రాజేష్ , మున్సిపల్ కౌన్సిలర్ మొలుగూరి కమల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



గంగమ్మ దేవాలయ కమిటీ ఎన్నిక

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని గంగమ్మ దేవాలయం నూతన కమిటీని గంగపుత్ర సంఘం సభ్యులు శనివారం సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షులుగా పర్మి నర్సయ్య,ఉపాధ్యక్షులుగా ఆర్మూర్ రాజేష్,ప్రధాన కార్యదర్శిగాపారిపెల్లి కిషన్,సహాయ కార్యదర్శిగా సుంకేటి గణేష్,క్యాషియర్ గా మాన్కాల చిన్నయ్య,సలహాదారులు కుడుముల సాయన్న, ఆర్మూర్ గంగారం,మాన్కాల పోచయ్య,కార్యవర్గ సభ్యులుగా తోపారపు రాజేందర్,దివిటి దీపక్, రమేష్,గోపాల్, పర్రె శంకర్, పారిపెల్లి శంకర్,ఆర్మూర్ రంజిత్,నరేందర్, మగ్గిడి సురేష్,బాలకిషన్, మహేంద్ర, శంకర్, సాయిలు, సురేష్,నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అధ్యక్షుడు ఫర్మి నరసయ్య ని మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు పర్రె శంకర్ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసుల్లో రాజీమార్గమే ఉత్తమం

జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి.



మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త: చెక్ బౌన్స్ కేసుల్లో రాజీమార్గమే ఉత్తమం అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు.మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పట్టణంలో కోర్టులో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెక్ బౌన్స్ లాంటి డాక్యుమెంట్ ఎవిడెన్స్ కేసుల్లో కంటెస్టింగ్ కన్నా, రాజీ చేసుకోవడానికే కక్షిదారులు ప్రయత్నించాలని సూచించారు. కేసుల్లో పరస్పరం రాజీ పడటం వలన సమయం తో పాటూ, ఖర్చులూ ఆదా అవుతాయాని అన్నారు. ఈనాటి ప్రత్యేక లోక్ అదాలత్ లో 15 పెండింగ్ కేసుల్ని రాజీ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు.నేటి లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన పోలీసులకు, సహకరించిన న్యాయవాదులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి , ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్,మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణుగోపాల్, పసునూరి శ్రీనివాస్,లోక్ అదాలత్ మెంబర్లు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, న్యాయవాదులు దండబోయిన యాదగిరి, గడ్డం శంకర్ రెడ్డి, పసునూరి సుదర్శన్, మామిడిపల్లి విజయలక్ష్మి, కటకం వేణుగోపాల్, రాంపల్లి జగన్,గురిజెల గోపి,బర్ల సంతోష్,తలారి రాజ శేఖర్,కీర్తి దినేష్,కోల అశోక్,అందె సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



;జిల్లావ్యాప్తంగా నిర్మాణ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయడం, రెండో దశలో ఇండ్ల మంజూరుపై గృహనిర్మాణ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని మున్సిపాలిటీలు. , అన్ని మండలాలకు కేటాయించిన లక్ష్యం, ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలు, వివిధ దశల్లో ప్రగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ఇండ్లు లేని పేదల కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేస్తుందని తెలిపారు. గుడిసెలు, రేకుల షెడ్లలో నివసిస్తున్న వారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆదేశించారు. నిర్మాణాలు వేగవంతం చేసేలా క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా నిర్మాణాల్లో జాప్యం జరిగితే వాటి కారణాలు తెలుసుకుని, సమస్యలు పరిష్కరించి, నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. ప్రగతిలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలు చేసేందుకు ముందుకు వెళ్లాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు, ఏఈ లు క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారుల ఇబ్బందులు దూరం చేయాలని ఆదేశించారు. రోజూ వారీగా ఇండ్లను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు. రెండో దశ నిర్మాణాల మంజూరుపై ఆరా తీసిన కలెక్టర్, నిర్మాణానికి ఆసక్తి ఉన్న అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

సర్పంచ్ ఉమ్మారెడ్డి విమగజ సింగవరం లో ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల అన్నారు. శనివారం గంభీరావుపేట మండలం గజ సింగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటుచేసిన ప్రీ ప్రైమరీ పాఠశాల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలల నుండి విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాల లో పెరగడం అభినందనీయం అన్నారు. గత సంవత్సరం ఉపాధ్యాయులు కష్టపడిన కృషి ఫలితంగా ఈ ఏడు గ్రామానికి ప్రీ ప్రైమరీ పాఠశాల రావడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఈ సందర్భంగా తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. కల్పించడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి పంచాయతీ పాలకవర్గం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆదుకుంటుందని, అందుకు



అనుగుణంగా ఈ విద్యా సంవత్సరం తెలంగాణ గివ్ ఫౌండేషన్ ద్వారా కొండూరి సాకేత్ రావు ఆధ్వర్యంలో పాఠశాల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్ నిర్మించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలోత్ రవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బోయిన రేణుక, అభివృద్ధి కమిటీ చైర్మన్ ముచ్చ కిషన్, ఉపాధ్యాయులు పాశం తిరుపతి రెడ్డి, ఎర్ర సత్యనారాయణ లతోపాటు పాలకవర్గ సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

పోతుగల్ బాలికల పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



ముస్తాబాద్ ప్రభాత వార్త:

పోతుగల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుల్తానా రేష్మా ఆధ్వర్యములో శనివారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోతూగల్ గ్రామ ఉప సర్పంచ్ కోల కృష్ణ గౌడ్, ఎఏపిసి చైర్మన్ వరి జ్యోతి హాజరైనారు.ఈ సందర్భంగా కోలకృష్ణ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు,మంచి పౌష్టిక ఆహారం అందించాలని,స్కూల్ కి సంబంధించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రతి నెల మూడో శనివారం పేరెంట్స్ మీటింగ్ కి అందరూ హాజరు కావాలని అన్నారు.ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు,విద్యార్థిని ల తల్లితండ్రులు పాల్గోనడం జరిగింది.

రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన రైతు యాజమాన్య పంటల అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున సాగు ప్రణాళికలో మార్పులు చేసుకోవాలని సూచించారు.అధిక నీటి అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పెసర,జొన్న,కంది, ఆముదం,పొద్దు తిరుగుడు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకుంటే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ



శాస్త్రీయ విధానాల్లో సాగు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో రైతులు పంటల ఎంపిక,విత్తనాల లభ్యత,సాగు పద్ధతులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.రైతులు వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు,ఏ ఈ వో లు,రైతులు పాల్గొన్నారు

బోనాల వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంరావుపేట మండల కేంద్రంలో శనివారము జరిగిన ఆషాఢ మాసం బోనాల పండుగ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు. దేవతా మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టత ను నాయకులు మల్లుగారి నర్సాగౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. డిసిసి వెంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్, నాయకులు గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, దమ్మ శ్రీనివాస్ రెడ్డి, బంగ్లా రాజు గౌడ్, రాజ్ కుమార్, బాలకృష్ణ, నరేష్, దోసల చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదపు అంచున ప్రయాణం పడితే పరలోకమే

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాకు వెళ్లే ప్రధాన రోడ్డు కల్లు మందువా దగ్గర వున్నా ములా మలుపును అనుకొని ఓర్రె కాలువ ప్రమాదకరంగా వున్నది.అక్కడికి వెళ్లే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతూ ప్రయాణం కొనసాగిస్తున్నారు.ఈ ప్రాంతములో ఏదైనా సంఘటన జరిగితే ఫోన్ సిగ్నల్ కూడా రాని పరిస్థితి వుంటది.ప్రయాణికులు కొంచెం నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలు గాల్లో కలిసినట్టేనని అక్కడి స్థానికులు వాపోతున్నారు.నిత్యం కల్లు గురించి వెళ్లేవారి పరిస్థితి దారుణంగా తయారవుతోంది.మత్తులో తిరుగు ప్రయాణం అందులో డేంజర్ మూలమలుపు పడితే ప్రయాణికుడు పరలోకము పోవాల్సిందేనని అంటున్నారు.ఇంతటి డేంజర్ జోన్ ను పాలకులు,అధికారులు ఈ రోడ్డు వెంట వెళ్తున్న పట్టించుకున్న పాపాన పోతలేరని గ్రామస్తులు వాపోతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఈ మూలను సవరించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.



దొంగిలించిన మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠిన చర్యలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: మొబైల్ షాప్ యజమానులు సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు లేదా ఎక్స్చేంజ్ చేసే సమయంలో విక్రయించే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు తో పాటుగా పూర్తి వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే మొబైల్ షాప్స్ యజమానులకి సూచించారు.ఈసందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని పలు మొబైల్ షాప్స్ , రిపేర్ షాప్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సందర్భాల్లో దొంగలించబడిన , పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ అమ్మడానికి లేదా ఎక్స్చేంజ్ చేయడానికి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తు వారి యొక్క ఆధార్ కార్డ్ తో పాటుగా పూర్తి వివరాలు సేకరించాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా లేదా దొంగిలించిన మొబైల్ ఫోన్ల విక్రయానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.మొబైల్ ఫోన్ దొంగలను పట్టించడంలో లేదా వారి ఆచూకీ పోలీసులకు అందించడంలో సహకరించిన మొబైల్ షాప్ యజమానులకు జిల్లా పోలీసుల తరఫున ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే సమయంలో సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుంచి తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోవాలని , తక్కువ ధరకు లభిస్తుందనే ఆశతో దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు

వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు పూజలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కప్పతల్లి,బతుకమ్మ ఆటలు ఆడుతూ గ్రామ దేవతలకు గ్రామస్తులు జలాభిషేకం చేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగుండాలని పూజలు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య,ఉప సర్పంచ్ పుట్ట భాను,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు..

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి..

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భూక్య రాజు నాయక్, కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు.మానవాళికి చెట్లు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.24 శాతం ఉన్న అడవులను 33 శాతానికి పెంచడమే మొక్కలు నాటే కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజు నాయక్,పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

విద్యుత్ సంక్షోభంతో అల్లాడుతున్న రైతులు

కానీ తెలంగాణకు అసలైన సంక్షోభం రేవంత్ రెడ్డి పాలనే

మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

సారంగాపూర్ ప్రభాత వార్త :

విద్యుత్ సంక్షోభంతో అల్లాడుతున్న రైతులు కానీ తెలంగాణకు అసలైన సంక్షోభం రేవంత్ రెడ్డి పాలనే అని దావ వసంత సురేష్ అన్నారు సారంగాపూర్ మండలం రేచవల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో శనివారం జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...రేచవల్లి గ్రామం అంటేనే రైతు ఆధారిత గ్రామమని మా గ్రామంలో జరుగుతున్న స్వామి వారి కళ్యాణం చూడాలా... లేకుంటే కరెంటు ఎప్పుడు వస్తుందా అని కరెంటు కోసం ఎదురు చూడాలని అక్కడున్న రైతులు అంటున్నారని అన్నారుతీవ్ర విద్యుత్ సంక్షేమంతో రైతులందరూ ఆగం చెందుతున్నారని అన్నారు.రైతును రాజులా చూసుకుంటా అన్న రేవంత్ రెడ్డి గద్దెనెక్కిన తర్వాత రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలు అయ్యాయి అని అన్నారు నాట్ల సమయంలో కరెంటు కోతలు విధించడం సరైంది కాదు అని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నీళ్లు లేక కరెంటు లేక ఎరువులు విత్తనాలు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత పది సంవత్సరాలు కేసీఆర్ గారి హయాంలో ఉచిత 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చినప్పుడు ఇప్పుడు మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు



ఇవ్వలేకపోతున్నారు అని ప్రశ్నించారు...? బిఆర్ఎస్ హయంలో భూమికి భారమయ్యేంత పంట పండించి రైతును రాజుల చేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు.తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడమే రైతులకు సంక్షోభం అని అన్నారు.రైతులను కాపాడుకోవాల్సిన కనీస జ్ఞానం ఈ రేవంత్ రెడ్డికి లేదు అని రైతు కన్నీరు పెడితే రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని అన్నారు.కేసీఆర్ గారి పై ద్వేషంతో కాలేశ్వరం లాంటి ప్రాజెక్టులను వాడుకోకుండా రైతులను నట్టింట ముంచుతున్నాడు అని అన్నారు. రేవంత్ రెడ్డి మనవడి సంతోషం కోసం ఇంట్లో పూరీలు చేస్తున్నావు కానీ నీకు తెలంగాణ రైతులు పడుతున్న కష్టాలు ఎందుకు కనబడతలేవు అని అన్నారుకరెంటు కోతలు విధిస్తే రైతుల అందరితో కలిసి తప్పకుండా పోరాటం చేస్తామని అన్నారు. నీళ్లిచ్చే పరిస్థితిలో లేరు కనీసం కరెంట్ అయినా ఇస్తే ఉన్న నీళ్లతో పంటలు పండించుకుంటారు అని అన్నారు. చంద్రబాబు నాయుడు శిష్యుడుగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలపై ప్రేమ ఉండదని అన్నారు. దయచేసి ప్రభుత్వం అధికారులు రైతుల బాధ అర్థం చేసుకుని నిరంతర కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు అని అన్నారు రైతులు బాగుంటేనే దేశం బాగుంటదని రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్లు లేదు అని అన్నారు. అభివృద్ధి పేరుతో కాంగ్రెస్‌లో చేరి రేవంత్ రెడ్డితో కలిసి ప్రయాణం చేస్తున్న ఎమ్మెల్యే గారికి రైతుల కష్టాలు కనిపించడం లేదా?అని అన్నారు ఎమ్మెల్యే ను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో కరెంటు రావడం లేదు. మోటార్లు నడవక పంటలు ఎండిపోతున్నాయి. రైతులు రాత్రింబవళ్లు విద్యుత్ కోసం ఎదురుచూస్తున్నారు.అని అన్నారు మీరు అధికారులతో మాట్లాడుతున్నారు.. రేవంత్ రెడ్డి కలిసి తిరుగుతున్నారు.. కానీ రైతుల కరెంటు కోతలు, విద్యుత్ సమస్యలు మాత్రం మీకు కనిపించడం లేదా? అని అన్నారు అభివృద్ధి పేరుతో పార్టీ మారడం కాదు.. ప్రజల సమస్యలను పరిష్కరించడమే నిజమైన అభివృద్ధా అని అన్నారు రైతుకు కరెంటు ఇవ్వలేని ప్రభుత్వం, రైతుల సమస్యలను పట్టించుకోని ప్రజాప్రతినిధులు రైతాంగానికి ఏం సమాధానం చెబుతారు? అని అన్నారు రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతుకు విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యత. అని అన్నారు ప్రజలన్నీ గమనిస్తున్నారని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తేలు రాజు మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు మ్యడారం తండా సర్పంచ్ భూక్య భారతి చిరంజీవి నాయకులు రామ్ చందర్ రెడ్డి ,జగన్, మధన్,ప్రసాద్ గౌడ్,రమేష్, రాయామల్లు శేఖర్,రాజు, గంగన్న,మహేష్ రమేష్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అప్రమత్తంగా ఉండాలి

రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలి

ఆరుత డి పంటలు వేయడానికి

ప్రోత్సహించాలి

సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై జిల్లా

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

నిర్వహించిన సీఎస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆరుతడి పంటలు వేసుకోవడానికి ప్రోత్సహించాలనిసూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం హైదరాబాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి సూపర్ ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యవసాయ ప్రణాళికలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,



ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రైతులకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పంటల మార్పిడి విధానాలను ప్రోత్సహించాలని, తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక సూచనలు అందుబాటులో ఉంచి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ప్రత్యేక అధికారులతో నిర్వహించనున్న సమీక్ష సమావేశాలకు అన్ని శాఖల అధికారులు సూపర్ ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, వ్యవసాయం, తాగునీరు, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలపై సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షపాతం పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, తాగునీటి లభ్యత, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలపై సమగ్ర సమాచారం సిద్ధంగా ఉంచాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తేదీ.19.7.2026 ఆదివారం నిర్వహించు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారుల సమావేశానికి సంబంధిత అధికారులు వారి శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. సమావేశంలో ఉన్నతాధికారులు అడిగే ప్రశ్నలకు పూర్తిస్థాయిలో సమాచారం అందించే విధంగా డాటా సేకరించి పి.పి.టి, ప్రింట్ అవుట్, పెన్ డ్రైవ్, ఫోన్ లలో తగిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, జిల్లా వైద్యాధికారి సుజాత, సిపిఓ సత్యం, డిపిఓ మదన్మోహన్, డిప్యూటీ సీఈవో నరేష్, హార్టికల్చర్ అధికారి లత, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఏవో కిషన్, ఈడీఎం మమత, సంబంధిత శాఖ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



తండ్రిని గెంటేసిన కొడుకు

ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంకు చెందిన వక్క పెల్లి లక్ష్మణ్(72) అనే వృద్ధ తండ్రిని కన్న కొడుకు ప్రభాకర్, కోడలు కమల శుక్రవారం రాత్రి గొడవ పెట్టుకొని బలవంతంగా ఇంట్లోంచి గెంటి వేశారు. ధీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రాయించాడు. తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి శనివారం ఉదయమే కొడుకు, కోడలును సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కు పిలిపించి తండ్రి పేరిట ఉన్న ఇల్లు ను, భూములను పట్టా చేయించుకొని పోషించక భార్య చెప్పుడు మాటలు విని గెంటే సిన విషయం లో తీవ్రంగా మంలించారు. వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ ఇల్లు, భూములు మళ్ళీ తండ్రి పేరిట కలెక్టర్ కు ఫిర్యాదు చేసి పట్టా మార్పు చేయిస్తామని, 6 మాసాల జైలు శిక్ష పడుతుందని కొడుకు, కోడలును హెచ్చరించారు. కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్ళ గొట్టమని, పోషణ,, వైద్య ఖర్చులు పెడుతూ సంరక్షి స్తామని నోటరీ అఫిడవిట్ రాసిచ్చి ఆ తండ్రిని వారి ఇంటికి తీసుకెళ్లారు.ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రతినిధులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, గౌరి శెట్టి విశ్వనాతం, కరుణ, ఎం. డి. యాకూబ్ పాల్గొన్నారు.

మహిళా సంఘాల విజయగాథలపై 'సెర్ప్' పరిశీలన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర టీ సెర్ప్ ఇందిరా మహిళా శక్తి యూనిట్ల పరిశీలకులు, సీనియర్ అధికారి భవానిశంకర్ జగిత్యాల జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని వివిధ రంగాలలో మహిళా సంఘాలు సాధించిన విజయాలను,వారి యూనిట్లను ఆయన స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఇందులో భాగంగా పొరండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ సూపర్ మార్కెట్,జనరల్ స్టోర్ యూనిట్, దుస్తుల తయారీ స్టిచ్చింగ్ హబ్ యూనిట్లను ఆయన సందర్శించారు.అలాగే బాలపల్లి గ్రామంలో ఎస్హెచ్‌జీ సభ్యురాలి వ్యక్తిగత స్ఫూర్తిదాయక విజయగాథను అడిగి తెలుసుకున్నారు.మహిళలు ఈ విజయాలను ఎలా అందుకున్నారు,ఆర్థికంగా ఎలా వృద్ధి చెందారు అనే తదితర అంశాలపై సంఘాల సభ్యులతో భవానిశంకర్ ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో మహిళా సంఘాల సభ్యులు ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఏ విధంగా ఆర్థికంగా ఎదుగుతున్నారో వారి అనుభవాలను వ్యక్తిగతంగా కలిసి తెలుసుకుంటున్నట్లు చెప్పారు.ఇలా విజయవంతంగా రాణిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న మహిళల విజయగాథలను రాష్ట్ర స్థాయిలో డాక్యుమెంటేషన్ రూపంలో పొందుపరుస్తామని ఆయన వెల్లడించారు.జిల్లాలో ఏ గ్రామంలోనైనా ఇలాంటి స్ఫూర్తిదాయకమైన మహిళా సంఘాల విజయాలు ఉంటే,వాటి వివరాలను జిల్లా సెర్ప్ కార్యాలయానికి అందించాలని కోరారు.ఈ పర్యటనలో జిల్లా డీఆర్‌డీఓ రఘువరణ్, అడిషనల్ డీఆర్‌డీఓ పి.సునీత,జిల్లా ఐబీ ఏపీఎం వి.గంగాధర్,జిల్లా స్వీప్ ఏపీఎం శ్రీనివాస చక్రవర్తి,మండల ఏపీఎం రాజయ్య,సీసీ పద్మ, యూనిట్ సభ్యులు,వీఓ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

సబ్ స్టేషన్ మెంటేనెన్స్ దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సంబంధించిన శాఖ అధికారులు తెలిపారు.19 ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి ఉదయం 12:00 గంటల వరకు జగిత్యాల 33/11 కెవి టౌన్ సబ్‌స్టేషన్ పరిధిలోని రాంబజార్,పురాణిపేట,ఎల్ జి రామ్ లాడ్జ్ లొకేషన్,అంగడి బజార్, యాపర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణనగర్, ఆరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా,టాక సంధి, సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్ పల్లి, గణేష్ టెంపుల్ ప్రాంతాల్లో, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్, వెంకటాద్రినగర్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని అధికారులు వెల్లడించారు.ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. ...

కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ మార్గదర్శకాలు, నియమ నిబంధనల ప్రకారమే లబ్ధిదారులను ఎంపిక చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, హౌజింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగర పరిధిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు, రెండో విడుత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో చర్చించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిమయ నిబంధనల ప్రకారం డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు. గతంలో వచ్చిన దరఖాస్తుల ప్రకారం క్షేత స్థాయిలో తనిఖీ చేసి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు. ప్రధానంగా ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, లోపాలు, పొరపాట్లు చేయకుండా, ప్రభుత్వ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధిదారులుగా ఎంపికై ఇప్పటి వరకు ఇండ్లు నిర్మాణం చేయని వారికి నోటీసులు జారీ చేసి, స్పందించని లబ్ధిదారులను తొలగించాలన్నారు. మొదటి విడత మిగిలిన ఇందిరమ్మ ఇండ్లకు ఫీల్డ్ లెవల్ లో ఎంక్వైరీ చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి రిపోర్టు అందించాలన్నారు. రెండో విడుత ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం క్షేత స్థాయిలో తనిఖీ చేపట్టి అర్హులను గుర్తించే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. సెక్షన్ల వారిగా ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ఫలాలు నిజమైన పేదలకు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. నిబంధనల ఉల్లంఘనకు తావులేకుండా పారదర్శకతను పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, డీఈలు వెంకటేశ్వర్లు, దేవేంధర్ రెడ్డి, శ్రీనివాస్, డీసిపి బషీరొద్దిన్, ఏసిపిలు శ్రీధర్, వేణు, ఏఈ సతీష్, భీంవర్ధన్ రెడ్డి, నర్మద, సూపరింటెండెంట్ విజయలక్ష్మి మ్మ, సెక్షన్ క్లర్క్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



అల్ఫోర్స్ లో యూపీఎస్సీ - ఐఏఎస్ అవగాహన సదస్సు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన అమిగోస్ ఐఏఎస్ అకాడమీ సహకారంతో విద్యార్థినిల కోసం యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమిగోస్ అకడమిక్ డైరెక్టర్ మధుసూదన్, విశిష్ట అతిథిగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జి.హెచ్.పి. రాజు, ట్రైనర్ వినీల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారికి అవసరమైన శిక్షణ అందించడమే లక్ష్యంగా ఈ సంవత్సరం నుండి కళాశాలలో యూపీఎస్సీ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. సివిల్ సర్వీసెస్ తో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావచ్చని వినీల్ రెడ్డి పేర్కొనగా, వైఫల్యాలను అధిగమిస్తూ డిగ్రీ స్థాయి నుంచే బలమైన పునాది వేసుకోవాలని మధుసూదన్ సూచించారు.ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐపీఎస్,రాజులు సివిల్ సర్వీసెస్ పరీక్షా విధానం, ప్రిపరేషన్ స్ట్రాటజీ, కరెంట్ అఫైర్స్,నెగటివ్ మార్కింగ్ అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. సివిల్ సర్వెంట్లకు ఉండాల్సిన నిజాయితీ, నైతికత, క్రమశిక్షణ, సమయస్ఫూర్తి గురించి వివరిస్తూ, చదివిన అంశాలను రాస్తూ ప్రాక్టీస్ చేయడం విజయానికి ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థినులతో జరిగిన ముఖాముఖిలో నిపుణులు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



కాకతీయ స్కూల్ లో రెయినీ డే వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ కట్టరాంపూర్ కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్లో విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామని స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు..ప్రీప్రైమరీ విద్యార్థులకు ఖిరెయినీ డేఖి వేడుకలు జరగగా, హైస్కూల్ విద్యార్థులకు ప్రజాస్వామ్య పద్ధతిలో స్కూల్ బోర్డు ఎన్నికలు జరిగాయన్నారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు రంగురంగుల గొడుగులు, రెయిన్‌కోట్లతో వచ్చి వర్షాకాలానికి సంబంధించిన పాటలు, ఆటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించడమే ఈ ఎన్నికల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. విద్యతో పాటు ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని ప్రిన్సిపాల్ గున్నాల అర్చన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..



బ్లూబెల్స్ స్కూల్‌లో గోరింటాకు వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ హై స్కూల్‌లో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్యార్థుల్లో సాంప్రదాయ విలువలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో ఆకర్షణీయంగా పాల్గొని చేతులకు అందమైన గోరింటాకు అలంకరించుకున్నారు. పాఠశాల కరెస్పాండెంట్ జంగా సునీతా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నప్పటి నుంచే విద్యార్థులకు పరిచయం చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించే కార్యక్రమాలను పాఠశాలలో నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు....



కురుమ యువజన సంఘం ఉపాధ్యక్షులుగా రావ రాజు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన రావ రాజు గత కొన్ని



కరీంనగర్ వార్త



అచీవర్స్ లో మెహంది మహోత్సవం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో మెహందీ పోటీలు నిర్వహించడం జరిగిందనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు..ఈ పోటీలలో వి విద్యార్థుల, తల్లులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభను చాటి విభిన్నమైన డిజైన్లలో మెహందీ తీర్చిదిద్ది బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి మాట్లాడుతూ గోరింటాకు ఆషాడ మాసంలో ఎందుకు పెట్టుకుంటామో, ఎందుకు అలంకరించుకుంటామో దాని వెనుక ఉన్న ఇతివృత్తాన్ని వివరించి గోరింటాకు పెట్టుకోవడం వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోరింటాకు విశిష్టతను వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్,బహుమతులు ప్రధానం చేశారు.



అట్టహాసంగా ప్రారంభమైన చదరంగం పోటీలు.....

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:

స్థానిక వీ కన్వెన్షన్ హాల్లో జీనియస్ చెస్ అకాడమీ , తెలంగాణ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్, కరీంనగర్ డిస్ట్రిక్ట్ డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చదరంగం పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులు జరిగే పోటీలను నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మొదటి ఎత్తు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు చదరంగం ఆటతో మెదాశక్తితో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ అలవాటు అవుతాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలు చిన్ననాటి నుండే చదరంగం ఆటపై మక్కువ చూపే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ ఎంతోమంది చదరంగం క్రీడాకారులను తయారు చేస్తున్న జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, సీనియర్ కోచ్ అనూప్ కుమార్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీలకు వివిధ ప్రదేశాల నుంచి 600 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారు అని నిర్వాకులు తెలిపారు. టోర్నీ ఆర్గనైజర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ టోర్నమెంట్ విజయవంతం చేయడానికి తమకు సహకరించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ స్టేట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జనార్దన్ రెడ్డి, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ , కార్పొరేటర్ కే ఏ పి పి చంద్ర, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, సీనియర్ కోచ్, టోర్నీ ఆర్గనైజర్ కంకటి అనుప్ కుమార్, చీఫ్ కరీంనగర్ డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కంకటి సృజన్ కుమార్, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



సంవత్సరాలుగా కురుమ యువతకు చేసిన సేవలకు గుర్తింపుగా జిల్లా ఉపాధ్యాక్షులుగా నియమించినట్లు యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కర్రె అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రావ రాజు మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలయ్య, ఎల్లమ్మల నర్సింహా రాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రైతాంగాన్ని మోసం చేస్తున్న సీడ్ ప్లాంట్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డిమాండ్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని ఆర్థికంగా మోసం చేస్తూ, పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్న జిల్లాలోని సీడ్ ప్లాంట్ల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతాంగానికి న్యాయంగా రావలసిన డబ్బులు ఇప్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ కే చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ హుజరాబాద్ నియోజవర్గంలో పెద్ద ఎత్తున రైతులు వరి విత్తనాలు ఉత్పత్తి చేస్తారని, ఉత్పత్తి చేసిన విత్తనాలను సీడు ప్లాంట్లకు విక్రయిస్తారన్నారు. సీడ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ యాసంగి సీజన్ గాను ధరలు నిర్ణయించి రైతాంగంతో అగ్రిమెంట్ చేసుకున్నారని, దీంతో రైతులు అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు పండించి అగ్రిమెంట్ చేసుకున్న ఒప్పందం మేరకు ఆయా సీడ్ ప్లాంట్ లో విక్రయించారన్నారు రైతుల కష్టం సీడ్ ప్లాంట్లకు చేరిన తర్వాత సీడ్ ప్లాంట్ యజమానులు ధరలు తగ్గిస్తూ నిర్ణయం చేయడం రైతులను మోసం చేయడమే అన్నారు. 2025 నవంబర్లో చేసిన అగ్రిమెంట్ ను తుంగలో తొక్కి 2026 మే లో రైతులను దోచుకునే మరో అగ్రిమెంటు రాసుకున్నారని గుర్తు చేశారు. పంట పండించక ముందు ఒక అగ్రిమెంటు పండించిన తర్వాత సీడు ప్లాంట్లకు ధాన్యం వెళ్లిన తర్వాత మరో అగ్రిమెంటు తయారుచేసి రైతుల నోట్లో మట్టి కొట్టే సీడ్ ప్లాంట్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం రైతుల నుండి తరుగు పేరుతో తూకం పేరుతో కోతలు విధిస్తూ కోట్ల రూపాయలు అక్రమంగా గడించి బడా బాబులుగా చలామణి అవుతున్న సీడ్ ప్లాంట్ యజమానులపై నాన్ బెలేబుల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 2025లో ఉన్న అసోసియేషన్ కమిటీ చేసిన తీర్మానాన్ని కాదని అసోసియేషన్ కమిటీ మారడంతో 2026 లో నూతన కమిటీరైతులను నిలువునా దోపిడీ చేసే తీర్మానం చేసిందన్నారు. రైతులతో ఒప్పందాలు చేసుకొని పంట పండిన తర్వాత మిల్లుల్లో చేరిన తర్వాత ధరలు తగ్గించడం రైతుల గొంతు నులకడమేనన్నారు. ఒప్పందం ప్రకారం మాకు వరి ధాన్యం డబ్బులు చెల్లించాలనిసీడ్ ప్లాంట్ యజమానులను రైతులు అడిగితే తగ్గించి ఇస్తాం మీ ఇష్టం ఉంటే తీసుకోండి లేదంటే మీ ఇష్టం ఉన్నది చేసుకోండి అంటూ రైతులను సీడ్ ప్లాంట్ యజమానులు అవమాన పరుస్తూ బెదిరిస్తున్నారన్నారు.జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు సీడ్ ప్లాంట్ల యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, రైతాంగానికి న్యాయంగా రావలసిన డబ్బులు ఇప్పించని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని లేని ఎడల అర్హులైన పేదలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆక్రమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ విద్యా, వైద్య రంగాల్లో మౌలిక వసతులు కల్పించి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యా, వైద్య రంగాల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. రైతులకు అవసరమైన యూరియా, డిఏపి కాంప్లెక్స్ ఎరువులు, సరిపడా విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఎలాంటి కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు నష్టం చేసే యూరియా యాప్ ను రద్దుచేసి రైతాంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. 8 రకాల వరి వంగడాలకే బోనస్ చెల్లిస్తామని అధికారులు, ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇవ్వడంతో ఇతర రకాల నార్లు పోసిన రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వ్యవసాయ శాఖ గతంలో ప్రకటించిన 33 రకాల వరి వంగడాలకు బోనస్ యధావిధిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తగిన విధంగా పరిస్థితులను అంచనా వేసి అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు నష్టం కలిగించే మూడవ రైతు డిస్కొంను రద్దు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ ఆగస్టు చివరి వరకు గ్రామాల్లో సభలు, సమావేశాలు, చర్చ గోస్ట్ లు, సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మండల కమిటీ సభ్యులు ప్రతాప శ్రీనివాస్ కొంకట చంద్రయ్య, ఇమ్మడి దేవేందర్, అజ్జు, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.



పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం..

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట యందు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులచే సమావేశము నిర్వహించారు. శనివారం నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు 25 మంది హాజరై వారి వారి సందేశాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మాట్లాడుతూ మన పాఠశాల గత విద్యా సంవత్సరం అనగా 2025 26 విద్యాసంవత్సరానికి పదవ తరగతిలో 47 మందికి గాను 47 మంది విద్యార్థులు అత్యున్నత మార్కులతో 100!! ఉత్తీర్ణత కావడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో 48 మంది విద్యార్థులు ఉన్నారు.. వారు కూడా 100!! ఉత్తీర్ణత సాధించడానికి మా పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి చేస్తున్నామని, తల్లిదండ్రులందరూ మీ యొక్క పిల్లల్ని క్రమం తప్పకుండా పాఠశాలకి రెగ్యులర్గా పంపించాలని పాఠశాలలో నేర్పించినటువంటి పాఠ్యాంశాలను ఇంటి దగ్గర కూడా పరిశీలించాలని తల్లిదండ్రులను కోరడం జరిగినది. ఈ సంవత్సరం 202627 విద్యా సంవత్సరంలో 45 అడ్మిషన్స్ సేకరించామని మే నెలలో బడిబాట కార్యక్రమంలో గ్రామ గ్రామానికి మరియు ఇంటింటికి వెళ్లి అడ్మిషన్లను నమోదు చేయడం జరిగినదని, జమ్మికుంట మరియు ఇతర ప్రాంతాలు అయినటువంటి ప్రైవేట్ పాఠశాలల నుండి కూడా 11 అడ్మిషన్లను నమోదు చేయడం జరిగిందని, ఇంకనూ ఆగస్టు చివరి వరకు మరి 20 అడ్మిషన్ల వరకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు కే జయప్రకాష్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు అందరూ మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని ఇంటి వద్ద కూడా విద్యార్థులందరినీ తల్లిదండ్రులు చక్కగా విద్యను అభ్యసించే వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. పాఠశాల మధ్యాహ్న భోజనంలో చిన్న చిన్న అవాంతరాలు ఉన్నాయని వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల చదువు వారి యొక్క వ్యక్తిగత పరిశుభ్రత సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి నిడిదొడ్డి శృతి తయారుచేసిన జీవశాస్త్ర కృత్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల ముందు ప్రదర్శించి మంచి మన్ననలను పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యనారాయణ, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, రాధికా రాణి, ఎం. ఐలయ్య, డి. పరమేశ్వర్, ప్రవంతి, దేవేందర్, అరుణ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన గ్రామస్తుడు

15 వేల విలువైన 300 నోట్ బుక్స్ అందజేత

కమలాపూర్: ప్రభాత వార్త

కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు వేణిశెట్టి బుచ్చి రాజలింగం ఉచితంగా నోట్ బుక్స్ అందించారు.శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు సుమారు 15 వేల రూపాయల విలువగల 300 ఎఫ్ ఏ, నోట్ బుక్స్ ను ఆయన పంపిణీ చేశారు. విద్యార్థులకు చదువులో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు



బుచ్చి రాజలింగం తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కత్తి రమేష్, హెచ్ఎం వెంకన్న,గంగు ప్రభాకర్ రావు, పాఠశాల ఏఏపీసి చైర్మన్ రజిత, గ్రామ పెద్దలు బుచ్చి రాజలింగం చేసిన సహాయాన్ని అభినందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలు స్తాయని అన్నారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్

సైదాపూర్, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను తక్షణమే విడుదల చేసి, వారి భవిష్యత్తును కాపాడాలని బిజెపి ఓబీసీ మండల అధ్యక్షులు నెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం



మండల కేంద్రంలో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 11 వేల కోట్లు మేర ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెరిగిపోయాయని, ఈ నిధులు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, విద్యార్థుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిరక్ష ్యంగా వివరించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈరల శ్రీనివాస్, పైడిపల్లి సంతోష్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

తోటి మిత్రుల ఆర్థిక సహాయం.

వీణవంక, ప్రభాత వార్త:

మిత్రుడి భార్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, తోటి మిత్రులు అండగా నిలిచి శనివారం ఆర్థిక సహాయం అందించారు.వీణవంక మండలము లోని గంగారం గ్రామానికి చెందిన మడికొండ కోమల్ భార్య రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతని పదవ తరగతి తరగతి సహచరులు ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరమార్శించించి, ప్రగాఢ సానుభూతినీ తెలిపారు.ఈ సందర్భంగా 50 కిలోల బియ్యంతో పాటు18,116లు అందజేసి అండగా నిలిచారు. ఈ పరామర్శ లో కోమల్ మిత్రులు ముత్యాల రవీందర్, నేరేళ్ల సతీష్,పెద్ది విశ్వనాథ రెడ్డి, సత్యం, బి.తిరుపతి,ఎం డి, ఉమర్, శ్యామల, ధనలక్షి ్మ, పద్మ.కోమల్ మిత్రులు తదితరులున్నారు.



కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును మెరుగుపర్చాలి

కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును మెరుగుపర్చాలని రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ పోలీసు అధికారులతో సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కోర్టు విధుల నిర్వహణ, కేసుల పురోగతి, శిక్షల శాతం పెంపు, సాంకేతిక సమస్యలు, సాక్షుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కోర్టు విధులకు సంబంధించిన ప్రతి పనిని నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే పరిపాలనా లేదా సాంకేతిక సమస్యలను దాచిపెట్టకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారియోంల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రతి అధికారి తన పనితీరును మరింత మెరుగుపర్చుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. సమన్లు, బెయిలు మంజూరు కాని





అరెస్టు వారెంట్లు (ఎన్‌బీడబ్ల్యూలు), ఇతర వారెంట్ల అమలు, కోర్టుకు సంబంధించిన అన్ని ప్రక్రియలను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సాక్షులను కోర్టుకు సకాలంలో హాజరుపరిచే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సాక్షులకు కోర్టు ప్రక్రియపై ముందస్తు అవగాహన కల్పించి, వారు ధైర్యంగా, స్పష్టంగా వాంగ్మూలం ఇచ్చేలా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. విచారణ సమయంలో అనవసర గందరగోళానికి గురికాకుండా వారికి ధైర్యం చెప్పి, న్యాయ ప్రక్రియపై సరైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కేసులో శిక్షలు పడేలా దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సమయపాలన, నాణ్యమైన దర్యాప్తు, సమర్థవంతమైన కోర్టు నిర్వహణ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని సీపీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులను ప్రతి నెల గుర్తించి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. విధి నిర్వహణలో విశేష కృషి చేసి అనంతరం బదిలీపై వెళ్లిన అధికారుల దర్యాప్తు చేసిన కేసుల్లో తర్వాత శిక్షలు విధించబడినా, సంబంధిత అధికారుల సిఫారసు మేరకు వారికి కూడా గుర్తింపు, ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శిక్షల శాతాన్ని పెంచడం, ప్రతి కేసును సకాలంలో పూర్తి చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్న సీపీ, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు సమర్థవంతమైన న్యాయ సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు, ఎసఐ వినీత, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి నింపిన మాక్ పోలింగ్..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యతను పెంపొందించే లక్ష్యంతో సుల్తానాబాద్ మండలంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలను నిజమైన ఎన్నికల మాదిరిగా నిర్వహించారు. ఓ వైపు పాఠశాల విద్యార్థి నాయకత్వాన్ని ఎన్నుకునే ప్రక్రియ చేపట్టగా, మరోవైపు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల తరహాలో పోలింగ్, ఓటింగ్, కౌంటింగ్ విధానాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం విశేషంగా నిలిచింది.పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ పర్యవేక్షణలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, రహస్య ఓటింగ్, బ్యాలెట్ బాక్స్‌లో ఓటు వేయడం, అనంతరం ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను ఎన్నికల సంఘం నిర్వహించే విధానాన్ని అనుసరిస్తూ నిర్వహించారు. హెడ్‌బాయ్,





హెడ్‌గర్ల్ పదవులకు మొత్తం 18 మంది విద్యార్థులు నామినేషన్లు దాఖలు చేయగా, పరిశీలనలో 3 నామినేషన్లు తిరస్కరించారు. అనంతరం ఇద్దరు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో, తుది పోటీలో 13 మంది అభ్యర్థులు నిలిచారు. వారికి ప్రత్యేక ఎన్నికల గుర్తులు కేటాయించి బ్యాలెట్ పత్రాల ద్వారా ఓటింగ్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులందరూ ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల నిర్వహణ, ఓటు విలువపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి మొత్తం ప్రక్రియను విజయవంతంగా నిర్వహించగా, ఈ వినూత్న కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, విద్యావేత్తలు అభినందించారు.విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై ఆచరణాత్మక అవగాహన కల్పించిన ఈ మాక్ పోలింగ్ కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలిచింది.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల పనులు

ప్రభుత్వ విప్ చింతకుంట

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల పనులు నిరంతరం కొనసాగుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తెలిపారు. శనివారం పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన రహదారులు, విద్యా సౌకర్యాలు అందేలా తమ కృషి నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్ల కనకమ్మ పోల్రాజు, ఉపసర్పంచ్ పర్స లక్ష్మి శంకర్, వార్డు సభ్యులు జక్కుల రుక్కమ్మ లక్ష్మీనారాయణ, బత్తుల సతీష్, కారెంగల శ్రీనివాస్, కల్వల శ్రీనివాస్, నర్ల పద్మ, చెవుల తిరుపతి, నర్ల కళ్యాణ్, అలాగే మండల



విద్యాధికారి, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, పంచాయతీ సెక్రటరీ, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

ఉపాధ్యాయులకు షీ టీమ్ అవగాహన సదస్సు..

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ఎన్టీపీసీ,ప్రభాతవార్త:

రామగుండం పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో శనివారం ఎన్ టి పి సి పరిధిలోని టి టి ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ బాలల రక్షణ చట్టం, సామాజిక మాధ్యమాల ప్రభావం, మహిళల భద్రత, సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. వేధింపులకు గురైన మహిళలు, విద్యార్థినులు భయపడకుండా షీ టీమ్ సహాయ నంబర్ 6303923700కు ఫోన్ చేయాలని, సైబర్ మోసాల బాధితులు 1930 అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 12కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయరాం, ఉపాధ్యాయులు, షీ టీమ్ సభ్యులు సురేష్ పాల్గొన్నారు



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఘన స్వాగతం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు పెద్దపల్లిలో ఘన స్వాగతం పలికారు. శనివారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణలకు కౌన్సిలర్ మొలుగూరి కమల్ ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. వారంతా కలిసి స్థానిక జంక్షన్‌లో ఉన్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయాల సాధనకు, ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల రక్షణకు, చట్టాల సమర్థవంతమైన అమలుకు పెద్దపల్లి జిల్లా పర్యటన ఎంతగానో దోహదపడుతుందని స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి లక్ష్మన్, పోచయ్య, గడ్డం లింగస్వామి, వివిధ దళిత సంఘాల నాయకులు, ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బృందానికి ఘన స్వాగతం పలికారు.



క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్

పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్, 202627 ఆర్థిక సంవత్సరానికి గాను కుట్టు మిషన్, చిరు వ్యాపారం, ఇ బైక్, ఇస్కూటీ, మోటార్ బైక్ రంగాల కోసం అర్హులైన క్రైస్తవ మైనారిటీల నుండి ఆన్లైన్ ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుట్టు మిషన్, చిరు వ్యాపార యూనిట్లకు 21 నుండి 55 సంవత్సరాల వయస్సు, ఇబైక్, ఇస్కూటీ , మోటార్ బైక్ యూనిట్లకు 21 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉండాలి, కుటుంబ వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలలో రూ.2,00,000/ లోపు, గ్రామీణ ప్రాంతాలలో రూ.1,50,000/ లోపు ఉండాలి. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు పొదగించబడిన గడువు తేదీ అయిన 19.07.2026 నుండి 31.07.2026 సాయంత్రం 5:00 గంటల వరకు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం దరఖాస్తుదారులు 040 23391067 నంబరును సంప్రదించవచ్చని, వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.. మండల ప్రజల సహకారం

రెండేళ్ల ప్రయాణం విజయవంతం

చొప్పదండి మార్కెట్ కమిటీ ఛైర్మన్

కొత్తూరి మహేష్

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా తన రెండేళ్ల పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తూరి మహేష్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శనివారం చొప్పదండి లో విలేకరులతో మాట్లాడుతూ ఈ రెండేళ్ల ప్రయాణంలో నన్ను నమ్మి, నాతో కలిసి నడిచి, ప్రతి అడుగులోనూ అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు అని ఆయన అన్నారు. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించే



అవకాశం కల్పించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ప్రేమ, నమ్మకం, సహకారం తన జీవితంలో ఎప్పటికీ మరువలేనని కొత్తూరి మహేష్ కొనియాడారు. చొప్పదండి మండల, పట్టణ రైతులు, ప్రజలు, నాయకులు, పాత్రికేయులు, శ్రేయోభిలాషులు, అధికారులు,మార్కెటింగ్ సిబ్బంది, ట్రేడర్స్, హమాలీలు ఇలా ప్రతిఒక్కరిసహకారంతోనే కమిటీ కార్యకలాపాలు సజావుగా సాగాయని పేర్కొన్నారు సేవే లక్ష్యంమీ అందరి ఆశీర్వాదం, సూచనలు, ప్రోత్సాహమే ఈ విజయానికి కారణం. ఈ పదవి నాది మాత్రమే కాదు, మీ అందరి ప్రేమకు, నమ్మకానికి ప్రతీక అని ఆయన అన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని, మీ అభిమానం, ఆదరణ ఎప్పటికీ ఇలాగే ఉండాలన్నారు. సేవే నా ధ్యేయం, ప్రజల సంక్షేమమే నా లక్ష్యం. మీ ఆశీస్సులతో భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజల కోసం పని చేస్తాను అని చొప్పదండి పట్టణ,మండల ప్రజలకు నేను జీవితాంతం రుణపడి ఉంటాను అనికొత్తూరి మహేష్ హామీ ఇచ్చారు.

నూతన బస్సు ప్రారంభించి

స్వయంగా బస్సు నడిపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రజల కోరిక మేరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం వేములవాడ జగిత్యాల వయా అనంతపల్లి నుండి కోరెం ఆర్టీసీ బస్సులు ప్రారంభించారు. ప్రారంభించడమే కాకుండా స్వయంగా ఆర్టీసీ బస్సులు నడిపి ప్రయాణికులను ఉత్సాహపరిచారు. ఎన్నో ఏళ్ల నుంచి నూతన బస్సు కోసం ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నప్పటికీ నెరవేరని కళను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిజం చేశారు. మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకోవడంతో పాటు వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన, సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ వ్యక్తి మృతి

రామడుగు, ప్రభాత వార్త :



మండలం లోని కోరటపల్లి గ్రామనికి చెందిన నెల్లి తిరుపతి (30) బుధవారం నాడు మధ్యాహ్నం కూలిపని నుండి భోజనానికి వచ్చి మరల తిరిగి కూలి పనికి వెళుతుండగా కొరటపల్లి షానగర్ మధ్యలో గల కోళ్ల ఫారం వద్ద మధ్యాహ్నం తిరుపతి నడుపుతున్న బైకు ఫ్యాషన్ ప్లస్ బేరింగ్ నెంబర్ TG02BA1638 గలదానికి ఎదురుగా వస్తున్న వోల్క్వో వేగన్ పోలో కార్ బేరింగ్ నెంబర్ AP29-BQ-0799 డికోనగా నెల్లి తిరుపతి తలకి తీవ్ర గాయాలు కాగా వెంటనే చుట్టుపక్కల వారు చూసి కరీంనగర్లోని హాస్పిటల్ కి చికిత్స కోసం తీసుకువెళ్లినారు. కాగా శనివారం నాడు మృతిచేందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు

పాఠశాలకు టీవీ

బహుకరించిన పూర్వ విద్యార్థి

రాయికల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి బ్యాచ్ విద్యార్థి ఇమ్రాన్ బాలికల ఉన్నత పాఠశాలకు టెలివిజన్‌ను బహుమతిగా అందజేశారు. సౌదీలో నివాసం ఉంటున్న ఇమ్రాన్ పాఠశాల అవసరాలను తన మిత్రుల ద్వారా గుర్తించివిద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా ఈ టీవీని అందించినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థి చేసిన సేవను పాఠశాల ఉపాధ్యాయ బృందం పొన్నం రమేష్ రవీందర్ సత్యనారాయణ నాగరాజు అలీ రాజా గంగ జమున తిరుమల పద్మజ యాస్మిన్ ఫాతిమా శ్రీకాంత్ గంగాధర్ తదితరులు అభినందించారు పూర్వ విద్యార్థులు ఆకు నరసయ్య అనిల్ రామకృష్ణ సంతోష్ రవికుమార్ రాజు వెంకటేష్ రాజేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

కొల్వాయి శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో ఘనంగా వరద పాశం

వర్షాలు కురవాలని గ్రామస్తుల మహా పూజలు!

ఎంతో వైభవంగా సాగిన సాంప్రదాయ వేడుక

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామంలో భక్తిభావం ఉట్టిపడేలా శనివారం నాడు "వరద పాశం" కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల క్రితం స్వయంభూగా వెలసి, భక్తుల కోరికలు తీరుస్తూ, బాధలు పోగొడుతున్న కొలువాయి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఈ అపూర్వ ఘట్టానికి వేదికైంది.మన తాత ముత్తాతల కాలం నాటి సాంప్రదాయాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, రాబోయే తరాలకు దిక్సూచిగా నిలిచేలా ఈ వేడుకను నిర్వహించారు.తరతరాల సాంప్రదాయం కోలాహలంగా శోభాయాత్ర నిర్వహణ తో పాటు గ్రామంలో సకాలంలో వర్షాలు కురవాలని, రైతుల కష్టాలు తొలగి పంటలు బాగా పండాలని, దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామ సర్పంచ్ రంగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ ప్రజలు, మహిళలు ఇళ్ల నుండి బిందెలతో నీళ్లు, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ, పూలు చేతపట్టుకొని బాజా భజంత్రీలు, తప్పెట చప్పుళ్లతో మంగళవారాల నడుమ కోలాహలంగా శ్రీ రాముల వారి గుడి వద్దకు చేరుకున్నారు. గ్రామంలోని అబాలగోపాలం భక్తి శ్రద్ధలతో ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.గర్భగుడి వెనుక జారుడు బండపై ఖివరద పాశంఖిఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ఎంతో ప్రీతిపాత్రమైన ఖివరద పాశంఖి పోసే కార్యక్రమాన్ని ఆలయ గర్భగుడి వెనుక భాగంలో ఉన్న ప్రసిద్ధ జారుడు బండపై శాస్త్రోక్తంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ఊరు, వాడ చల్లగా ఉండాలని భక్తులందరూ ఏకకంఠంతో ఆ స్వామి వారిని స్మరిస్తూ, మొక్కుబడులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమానికి అతిథిగా జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమారూ హాజరై రాములవారిని భక్తిశ్రద్ధలతో పూజించి వరదశం కార్యక్రమంలో బాగాస్వాముల అయినారు. వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కరంగా పండాలని భగవంతుని వేడుకున్నారు. ఆలయ పూజారులు లవ కుమార్ ఆచార్యులు కుశకుమారా చార్యులు పూజాధి కార్యక్రమాలు శాస్త్రోదిక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పంతుల లక్ష్మణ్, ఉప సర్పంచ్ నాగరాజు, పి ఎస్ సి ఎస్ చైర్మన్ నవీన్ రావ్, పాత రమేష్, గుండా సురేష్, రామచంద్ర గౌడ్, హరీష్ , శ్రీనివాస్ , మల్లేశం, జలంధర్, గంగన్న, రాజన్న మరియు గ్రామ పాలకవర్గం, ఆలయ పాలకవర్గ సభ్యులతో పాటు రైతులు, భక్తులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారి కృపతో త్వరలోనే కరుణించి వర్షాలు కురుస్తాయని, కొలువాయి రామచంద్రుని ఆశీస్సులు ఎల్లప్పుడూ గ్రామంపై ఉంటాయని భక్తులు తమ నమ్మకాన్ని వ్యక్తపరిచారు. ముగింపులో భక్తులందరికీ



చొప్పదండి వార్త



నిరుపేదలకు అండగా... ఆర్థిక చేయూతే అవలంబనగా

ముందుకు సాగుతున్న లచ్చన్న

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం లో నిరుపేదలకు అండగా హార్దిక చేయువితే అవలంబనగా ముందుకు సాగుతున్న తూడి లచ్చన్న సేవలు అభినందనీయం. ఈ మేరకు జర్నలిస్ట్ గజ్జెల శ్రీనివాస్ కుటుంబానికి శుక్రవారం ప్రముఖ సామాజికవేత్త తూడి లచ్చన్న ఆర్థిక సహాయం అందజేశారు. చొప్పదండి నియోజకవర్గం లోని బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు గజ్జెల శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద వార్త తెలుసుకున్న ప్రముఖ సామాజిక వేత్త తుడి లచ్చన్న గురువారం శ్రీనివాస్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. అనంతరం కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జర్నలిస్టులు సమాజానికి అందించే సేవలు ఎనలేనివని, గజ్జెల శ్రీనివాస్ మృతి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి సర్పంచ్ పెంచాల సౌమ్య , ఉపసర్పంచ్ కళ్లేపల్లి చంద్రయ్య, కమతం మల్లయ్య, చంద్రయ్య, గ్రామ పెద్దలు, సామాజిక కార్యకర్తలు. పాల్గొన్నారు.

నీరు తక్కువ అవసరం అయ్యే పంటలు వేయాలి

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలో ని చాకుంట గ్రామంలో శనివారం వ్యవసాయ విస్తరణ అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వలన మండలంలో తక్కువ వర్షపాతం నమోదు అయినదని నీటి లభ్యత సరిపడా చూసుకున్న తర్వాతే వరి నాట్లు వేసుకోవాలని తెలిపారు. నీరు తక్కువగా అవసరమయ్యే పంటలు అయినట్టి అపరాలు పెసర,కంది, నునేగింజ పంటలు, ఆయిల్ పామ్, మొక్కజొన్న , కూరగాయలు లాంటి ఆరుతడి పంటలు వరి పంటకు ప్రత్యామ్నయంగా వేసుకోవాలని తెలిపారు.సమావేశంలో ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, ఎ ఇ ఒ సంపత్, కార్యదర్శి వేణుమాధవి, అధికారులు, సర్పంచ్ పురం మాధవి రాజేశం, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, వర్డ్ సభ్యులు, ప్రజా ప్రతినిదులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



డయల్ 112పై అవగాహన కల్పించిన పోలీసులు

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే

112కు కాల్ చేయాలని సూచన

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలం లోని లింగంపల్లి గ్రామంలో ప్రజల భద్రతే లక్ష్యంగా తెలంగాణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న డయల్ 112 అత్యవసర సేవలపై వేములవాడ రూరల్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు డయల్ 112 సేవల ప్రాముఖ్యతను



వివరించారు.దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై వేధింపులు, గొడవలు, అత్యవసర వైద్య సహాయం అవసరమైన సందర్భాల్లో వెంటనే 112కు కాల్ చేయాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని అవసరమైన సహాయం అందిస్తారని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని, తప్పుడు సమాచారం ఇవ్వడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ప్రజలందరూ ఈ సేవలపై అవగాహన పెంచుకుని అవసరమైన సమయంలో సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు కోరారు.ఇట్టి కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం హెడ్ కానిస్టేబుల్ బాలనర్సయ్య గ్రామ సర్పంచ్ సామ తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకు శంకర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

సైడ్‌వాల్ లేని వంతెనలు ప్రాణాలతో చెలగాటం

వంతెనలు నిర్మించి రక్షణ గోడలు మరిచిన అధికారులు..

ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

ప్రభాత వార్త కోనరావుపేట:

మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులు అసంపూర్తిగా మిగిలిపోతున్నాయి. ఎన్నో ఏళ్లుగా వంతెనల కోసం ఎదురుచూసిన గ్రామాలకు నిధులు మంజూరై పనులు పూర్తయ్యాయి. కానీ రక్షణ చర్యలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో వాహనదారులు భయంతో ప్రయాణం చేస్తున్నారు. ప్రమాదకరంగా మారుతున్న వంతెనలుమండలంలోని కొండాపూర్ గ్రామ శివారులోని పెంటివాగుపై రూ.5 కోట్లతో వంతెన నిర్మించారు. కాంట్రాక్టర్ ఇరుపక్కల





రిటైనింగ్ వాల్ కట్టలేదు. దీంతో ఈ వంతెన ప్రమాదకరంగా మారింది. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని ఒరైపై నిర్మించిన వంతెనకు కూడా ఇరుపక్కల రక్షణ గోడ లేదు. రాత్రిపూట చీకట్లో వాహనాలు అదుపు తప్పి ఒరైలో పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.అలాగే కోనరావుపేట శివారులో సిరిసిల్లకు వెళ్లే దారిలో నిర్మించిన కాజ్‌వేకు రక్షణ గోడ లేకపోవడంతో వర్షాకాలంలో నీరు పొంగినప్పుడు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పట్టించుకోని అధికారులు వంతెనలపై సైడ్‌వాల్ నిర్మించాలని పలుమార్లు స్థానికులు అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. నిధులు విడుదలైనా పనులు సగంలో ఆగిపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా ముందుగానే రక్షణ గోడలు నిర్మించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

విద్యారంగంలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర యువజన నాయకులు కోట రమేష్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో రెండవ రోజు సీపీఐ(ఎం) జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజి విమల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు..దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని, నీట్ జాతీయ స్థాయి పరీక్షల్లో వరుసగా పేపర్ లీక్‌లు, అవకతవకలతో 25 లక్షల మంది నీట్ విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ఆందోళన





చేస్తున్నారన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత తీసుకోవడానికి బదులు సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. విద్యను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్ర జరుగుతోందని,ఫీజులు విపరీతంగా పెంచుతున్నారని, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. దీని ఫలితంగా నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని దుయ్యబట్టారు. ఇన్ని వైఫల్యాల తర్వాత కూడా మంత్రి పదవిలో కొనసాగడం సిగ్గుచేటని,విద్యారంగంలో విశ్వసనీయతను పునరుద్ధరించాలంటే ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే నైతిక బాధ్యత వహించి రాజీ నామా చేయాలి అని డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగాల్లో నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యా వ్యతిరేక, నిరుద్యోగ వ్యతిరేక, కార్మిక, కర్షక, రైతుల, రైతు కూలీల సమస్యల పరిష్కారం ఉద్యమం లో ప్రత్యక్షంగా ముందుంటామని హెచ్చరించారు. ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి ముషం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, కోడం రమణ, అన్న దాస్ గణేష్, గుర జాల శ్రీధర్, సూరం పద్మ, మల్లారం ప్రశాంత్, రాజశేఖర్, రజిత, సదానందం, మాదవి, నరేందర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ బాలికల కళాశాల హాస్టల్‌లో సీట్ల సంఖ్య పెంచాలి

నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త

ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో విద్యార్థినులకు సరిపడా సీట్లు పెంచాలని ఎబీఎస్ఎఫ్, బీఆర్ఎస్వీ, ఏఐఎఫ్‌డీఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.బొట్ల నరేష్, సదిరం వినయ్ మాట్లా డుతూ డివిజన్‌లోని వివిధ మండలాలకు చెందిన ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థినులు డిగ్రీ, బీటెక్, బీ.ఫార్మసీ తదితర ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నప్పటికీ, ప్రభుత్వం నిర్వహిస్తున్న బీసీ బాలి కల కళాశాల హాస్టల్‌లో సరిపడా సీట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , హాస్టల్‌లో సీట్లు లేకపోవడంతో అనేక మంది విద్యార్థి నులు ప్రతిరోజూ తమ గ్రామాల నుంచి నర్సంపేట పట్టణానికి రాకపోకలు సాగిస్తూ చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మరికొందరు హాస్టల్‌లో ప్రవేశం కోసం వెళ్లగా, ఇప్పటికే అడ్మిషన్లు పూర్తయ్యాయని అధికారులు చెప్పడంతో వారు నిరాశకు గురవుతున్నారని,ఈ సమస్యను జిల్లా కలెక్టర్ వెంటనే పరిశీలించి, బీసీ బాలికల వసతి గృహంలో సీట్ల సంఖ్యను పెంచి అర్హులైన విద్యార్థినులందరికీ వసతి కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవళిక, రమ్య, సుమలత, శ్రీవాణి, భవిత, శ్రీ, కావ్య, భాగ్యలక్ష్మి, మంజుల, సప్న తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

..వర్షం కురిసే... రైతు మురిసే ..



వేములవాడ రూరల్ ప్రభాతవా

వ్తేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలు కురవడంతో ఖరీఫ్ సాగు పనులు ఊపందుకున్నాయి. గత కొద్ది రోజులుగా వర్షాలు లేకపోవడంతో సాగు పనులు నిలిచిపోయి, అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూశారు. ఎట్టకేలకు సకాలంలో వర్షాలు కురవడంతో రైతుల ముఖాల్లో చిరునవ్వులు విరిశాయి.వర్షాలు కురవడంతో రైతులు పొలాలను దున్నడం, విత్తనాలు వేయడం, భూమిని సాగుకు సిద్ధం చేయడం వంటి వ్యవసాయ పనులను వేగవంతం చేశారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వారికి కొత్త ఆశలను నింపాయి.ఇదే విధంగా వర్షాలు కొనసాగితే పంటలు ఆశించిన స్థాయిలో దిగుబడి ఇస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పంటల ఎదుగుదలకు అనుకూల వాతావరణం కొనసాగాలని వారు కోరుతున్నారు. మరోవైపు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు నాణ్యమైన విత్తనాలు, సిఫారసు చేసిన ఎరువులను వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచిస్తున్నారు.ఖరీఫ్ సీజన్‌లో మంచి దిగుబడులు సాధించాలనే ఆశతో వేములవాడ రూరల్ మండలంలోని రైతులు ఉత్సాహంగా సాగు పనులను కొనసాగిస్తున్నారు. సకాలంలో కురుస్తున్న వర్షాలు ఈ సీజన్‌లో వ్యవసాయానికి అనుకూలంగా మారడంతో అన్నదాతల్లో ఆశావహ వాతావరణం నెలకొంది.

విద్యార్థులకు ఉపకార వేతనాల అందజేత



చందుర్తి / ప్రభాతవార్త

వారంతా చిన్ననాటి స్నేహితులు... ఉన్నత విద్యను అభ్యసించి తల్లి దండ్రుల కలను సహకారం చేయాలనే లక్ష్యంతో విద్యనభ్యసించి కొందరు ఉద్యోగరీత్యా స్థిరపడగా... మరికొందరు వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారు... నేటితరం గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు వేములవాడకు చెందిన జవహర్ లాల్ నెహ్రూ పాఠశాల పదవ తరగతి 9798 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు... విద్యా ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు అందించాలనే లక్ష్యంతో ఇటీవల త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు ముందుకొచ్చారు. మల్యాల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల త్రిబుల్ ఐటీ కి ఎంపికైన పులికీర్తన, ఎల్లా చరణ్ లకు ప్రతినెల ఒక్కొక్కరికి 3000 చొప్పున ఆరు సంవత్సరాల పాటు ఉపకార వేతనాలు అందజేస్తామని ప్రకటించారు. మొదటి మూడు నెలలకు 9వేల రూపాయల చెక్కులను అధ్యాపకుల సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులను ప్రోత్స హించేందుకు ముందుకు వచ్చిన ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు హింగే శివం, సుమన్ శర్మ, వెంగలి రవి, జనగామ తిరుపతి లను ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పిటిసి కుటుంబ సభ్యులను పరమార్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామగిరి ప్రభాతవార్త

ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ జిల్లా మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొలేటి మారుతి సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆరుతడి పంటలతోనే అధిక లాభం మండల వ్యవసాయ అధికారి అనూ

ఎల్మినో నేపథ్యంలో పంట మార్పిడిపై ప్రత్యేక దృష్టి

ముత్తారం, ప్రభాతవార్త:

ఎల్మినో నేపథ్యంలో ఆరుతడి పంటల సాగుతోనే రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. ముత్తారం మండలంలోని పారుపల్లి, అడవి శ్రీరాంపూర్, మచ్చుపేట మైదంబండ, పోతారం గ్రామాలలో ఎల్మినో ప్రభావం, పంట మార్పిడిపై రైతులకు



అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జులై, ఆగస్టు నెలల్లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని రైతులకు హెచ్చరించారు. 2025 జులైతో పోలిస్తే భూగర్భ జలాలు 1.5 మీటర్ల మేర పడిపోయాయని, నీటి వనరులు 50 శాతం మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నీటి ఎద్దడిని తట్టుకునే కందులు, పెసలు, మినుములు, నువ్వులు, జొన్న, సజ్జ వంటి ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూచించారు. స్వల్పకాలిక వరి రకాలను సాగు చేయాలని, పంట మార్పిడి పద్ధతులను పాటించాలని కోరారు. ఆయిల్ పామ్ తోటల పెంపకం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కె. మనీషా, బి. శశిధర్, ఎస్. శ్రీలేఖ, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా సీపెల్లి గోపాలకృష్ణ

జూలపల్లి, ప్రభాతవార్త:



పెద్దాపూర్ ఆలిండియా అంబేడ్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా రెండవ సారి సీపెల్లి గోపాలకృష్ణ ను కులసంఘం పెద్ద మనుషులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్న కుల సంఘానికి వెన్నంటేవుండి కుల సంఘ అభివృద్ధికి కృషిచేస్తానని తెలి పారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యలు, పెద్దమనుషులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ చేయూత



రామగిరి ప్రభాతవార్త

సుందర ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో పలు నిరుపేద కుటుంబాలకు చేయూత నందించారు. కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామపంచాయతీ పరిధిలో నివసించే గుమ్మడి శ్రీలత ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి 25కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే మాహారాజు కాలనీలో నివసించే పేద కుటుంబానికి చెందిన పులిపాక సది అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు వెయ్యి రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రొంపికుంట గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు కావేటి గోపాల కిషన్, చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, వార్డ్ మెంబెర్స్ పులిపాక సాంబయ్య, కొండి అనిల్ తో పాటు కుందారపు రమేష్, గన్నవరపు నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ అభివృద్ధికి పలు తీర్మానాలు



మంథని ప్రభాతవార్త:

మంథని మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో పలు నిధుల సమీకరణ కోసం మార్కెట్ కమిటీ పాలకవర్గం తీర్మానం చేసింది. శనివారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ కుడుదుల వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు చేపట్టాల్సిన పనులను అదేవిధంగా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పట్ల కోసం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉన్న గోదాముల అభివృద్ధి కోసం పలు నిర్ణయాలను తీసుకున్నట్లు చైర్మన్ తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి కట్ట సతీష్ తోపాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో కొత్త కంప్యూటర్లు ప్రారంభం



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొత్త కంప్యూటర్లను సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభించారు. శనివారం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా సర్పంచ్ శారద పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల కంప్యూటర్ విద్యపై అవగాహన పెరిగి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

మంథని వార్త

సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ జెనరల్ సెక్రటరీ శ్రీను బాబు ఆదేశాల మేరకు 10 లక్షల రూపాయ లతో ఈజీఎస్ ఫండ్ కింద మంజూరైన సీసీ రోడ్డు పనులను శనివారం గ్రామ సర్పంచ్ వనం రామచందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్ చందర్ రావు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్ , పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రొడ్డ బాపు, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ కార్యదర్శి సతీష్, వార్డు సభ్యులు చిప్ప లావణ్య సతీష్ ,మల్లారపు స్వామి , అడ్డూరి శైలజసురేష్, మరియు రామిండ్ల మనోహర్, కండె శంకర్, ఈర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

29న నుండి ఆర్టీసీ టూర్ : డిఏం

మంథని ప్రభాతవార్త:



మంథని డిపో పరిసర ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ఈనెల 29 న కాణిపాకం, అరుణాచలం పు ణ్యక్షేత్రాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీని నిర్వహించనున్నట్లు డిఏం శ్రావణ్ కుమార్ తెలిపారు. మంథని నుండి సూపర్ లగ్జరీ బస్సు జూలై 29వ తేదీన మధ్యా హ్నం 3 గంటకు బయలుదేరి 31వ తేదీన తిరిగి మంథని కి చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్రలో భాగంగా కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, జోగులాంబ క్షేత్రాలను దర్శించుకోవచ్చు అని తెలిపారు. ఇట్టి బస్సులో పెద్దలకు రూ.5100, పిల్లలకు రూ.3825 చార్జీ ఉంటుందని భోజన వసతి ఖర్చులు ప్రయాణికులే చెల్లించుకోవాలని తెలిపారు. కావున మంథని పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు. వివరాలకు 9948671514, 9959225923 నెంబర్లకు ఫోన్ ద్వారా డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించి సీట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

విద్యార్థుల కోసం గురుకులానికి ఎల్ఈడీ లైట్లు..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మండలంలోని భూపతిపూర్ గ్రా మంలోని మహాత్మ జ్యోతి రావు పూలే గురు కుల పాఠశాలకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ లైట్లను అందజేశారు. ఫౌం డేషన్ ఉపాధ్యక్షుడు, బీజేపీ జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పిన్సిపాల్ సంతోష్‌కు లైట్లను అందించారు. పాఠశాల మైదానంలో రాత్రి వేళల్లో విద్యార్థులు చదువుకోవడానికి, క్రీడలు నిర్వహించేందుకు తగిన వెలుతురు అవసరమని ప్రిన్సిపాల్ కోరగా, వెంటనే రాజేంద్రప్రసాద్ ఎల్ఈడీ లైట్లను అందజేశారు. దీంతో విద్యార్థులు సాయం త్రం, రాత్రి వేళల్లో కూడా సౌకర్యవంతంగా విద్యాభ్యాసం, క్రీడా కార్యకలా పాలు నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ సంతోష్ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి ఆలస్యం చేయ కుండా ఎల్ఈడీ లైట్లు అందించిన యువ సంకల్ప ఫౌండేషన్‌కు, కామని రాజేంద్రప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే ఇటు వంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పవన్, చంద్రకిరణ్, రాజేష్, గూడెపు తిరుపతి, కల్వల సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డ్ సభ్యురాలు ఆధ్వర్యంలో వీధి రోడ్ల వెడల్పు

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రలోని 11వ వార్డ్ సభ్యురాలు చుక్క లతశ్రీ గంగారెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం వీధి రోడ్ల వెడల్పు కార్యక్రమం చేపట్టారు. పడమటి వాడలోని 11వ వార్డ్ ప్రజలతో వారు మాట్లాడి భవిష్యత్ లో ఇరుకైన రోడ్ల వల్ల, మురికి కాలువలు లేని వీధుల వల్ల కలిగే నష్టాలను వివరించి ఆ వీధి ప్రజలను చైతన్య పరిచారు. వీధిలోని బొద్దుల నరహరి, కస్తూరి మల్లేష్, రెబ్బ భీమక్క, ఆది భీమన్న, చల్ల తిరుపతి, చల్ల రాజమల్లు, చల్ల మహేష్ లు వారి యొక్క సొంత భూముల నుండి రోడ్డు వెడల్పుకు కావలసినంత స్థలం నిస్వార్థంతో



బహుకరించారు. అంతే కాకుండా వారి సొంత ఖర్చులతోనే రోడ్డు ఎత్తు లేపడానికి ట్రాక్టర్లతో మొరం కూడా పోయిస్తున్నారు. దీనిని ఆదర్శంగా తీసుకొని బుగ్గారం గ్రామంలోని అన్ని వీధుల ప్రజలు రోడ్ల వెడల్పు, డ్రైనేజీ ల నిర్మాణం కోసం స్థలం అందజేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచ్, ఎంపీవో, కార్యదర్శి, విడిసి ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు కోరారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఎంపీవో బింగి సురేష్, పంచాయతీ కార్యదర్శి అక్బర్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులైన బుగ్గారం విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగ శ్రీనివాస్, వార్డ్ ప్రముఖులు గంజి జగన్, బక్కశెట్టి రామన్న, చల్ల శ్రీనివాస్, చల్ల లక్ష్మణ్, చుక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎవరు..? కుర్చీలో కూర్చున్నది ఎవరు..?

ఎండపల్లి మండల సమావేశంలో సర్పంచ్ పతుల హవా"

ఎండపల్లి ప్రభాతవా ర్త

మహిళలకు రాజకీయ సాధికారత కల్పించాలనే రాజ్యాంగ సంకల్పం ఎండపల్లి మండలంలో మరోసారి ప్రశ్నార్థకంగా మారింది. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక (తీశిదీశి బిశిదీశి) తయారీపై శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో మహిళా సర్పంచుల స్థానాల్లో వారి భర్తలు కూర్చోవడం తీవ్ర చర్చకు దారితీసింది.మండలంలోని 7 మంది మహిళా సర్పంచుల్లో ఒక్కరు కూడా సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. వారి స్థానంలో 5 మంది భర్తలు అధికారుల సమక్షంలో సమావేశంలో పాల్గొనడం విమర్శలకు తావిచ్చింది. మరోవైపు 8 మంది పురుష సర్పంచుల్లో కేవలం నలుగురు



మాత్రమే హాజరయ్యారు.మహిళలకు రిజర్వేషన్ ఇచ్చింది వారి కుటుంబ సభ్యులు పాలన నడపడానికి కాదని, మహిళలు స్వయంగా నాయకత్వం వహించాలనే ఉద్దేశంతోనే రాజ్యాంగం అవకాశాలు కల్పించిందని ప్రజాస్వామ్య వాదులు గుర్తు చేస్తున్నారు. అయితే వాస్తవంలో "సర్పంచ్ పతి" వ్యవస్థ కొనసాగుతుండటం మహిళా సాధికారతకు పెద్ద దెబ్బగా మారిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అధికారిక సమావేశాలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులే తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉండగా, వారి స్థానంలో భర్తలు కూర్చోవడాన్ని అధికారులు ఎలా అనుమతించారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సమావేశంలో దీనిపై ఎలాంటి అభ్యంతరం వ్యక్తం కాకపోవడం కూడా విమర్శలకు కారణమైంది. మహిళలను కేవలం ఎన్నికల సమయంలో అభ్యర్థులుగా నిలబెట్టి, అనంతరం అధికార బాధ్యతలను భర్తలు నిర్వహించడం రాజ్యాంగ స్ఫూర్తిని అవమానపరచడమేనని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలాంటి పరిణామాలకు అడ్డుకట్ట వేసి, ఎన్నికైన మహిళా సర్పంచులే అధికారిక సమావేశాల్లో పాల్గొనేలా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ కథనంలోని వ్యాఖ్యలు, విమర్శలు స్థానికంగా వ్యక్తమైన అభిప్రాయాల ఆధారంగా రాయబడ్డాయి. సంబంధిత ప్రజాప్రతినిధులు లేదా అధికారుల స్పందన లభిస్తే, సమతుల్యంగా దానిని కూడా ప్రచురించడం విలేఖరి దృష్టిలో సముచితం.

ధర్మపురి వార్త



విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరస



పెగడపల్లి, ప్రభాతవార్త:

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో బొగ్గు, బూడిద నిర్వహణ విభాగాలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించడం దుర్మార్గమని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. బాలు విమర్శించారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ టీజీపీ ఈ జేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పెగడపల్లి మండల విద్యుత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, సబ్ ఇంజినీర్ అజయ్, ఎస్ఎల్ఐ రవీందర్ రెడ్డి, ఎల్ఎం శేఖర్ రెడ్డి, ఏఎల్ఎంలు మునీందర్, వెంకటేశం, రాజేందర్, ఆనంద్, పరశురామ్ పాల్గొన్నారు.

రికార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే భూ రీ సర్వే

పెగడపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి భూ రీసర్వే కార్యక్రమాన్ని రైతులు, గ్రామస్థులు సహకరించి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత కోరారు. పెగడపల్లి మండలంలోని నర్సింహునిపేట గ్రామంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల్లో ఉన్న సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. సర్వే సమయంలో అధికారులు అడిగే వివరాలు, అవసరమైన పత్రాలను రైతులు అందించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సయ్యద్ నిజాముద్దీన్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, సర్పంచ్ సంధి రాజమణి మల్లారెడ్డి, ఆర్ ఐ లు శ్రీనివాస్, జమున పాల్గొన్నారు.

మెట్ట పంటల సాగుపై రైతులకు అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదయ్యే అవకాశం తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేయగల మెట్ట పంటలను ప్రాధాన్యంగా ఎంచుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) మహేష్ సూచించారు. రాపెల్లి గ్రామంలో రైతులకు మెట్ట పంటల సాగుపై అవగాహన నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల్లో పెసలు, మినుములు, కందులు, సోయాబీన్, వేరుశనగ, జొన్న, పొద్దు తిరుగుడు వంటి పంటలు తక్కువ నీటితోనే మంచి దిగుబడిని అందిస్తాయని తెలిపారు.ఈ పంటల సాగు వల్ల పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు రైతులకు అధిక లాభాలు వచ్చే అవకాశముందని వివరించారు. అలాగే వీడపీడల నివారణకు సకాలంలో తగిన చర్యలు తీసుకుంటే దిగుబడి మరింత మెరుగుపడుతుందని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్, భూమయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

నృసింహాలయంలో ముదిరాజ్ సంఘం కార్పొరేషన్ చైర్మన్ పూజలు



. ధర్మపురి,ప్రభాతవార్త.

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ముదిరాజ్ సంఘం కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ శనివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవాలయంలోకి ఆయన రాగానే అర్చకులు, ఆలయ అధికారులు ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రాన్ని అందించారు.అలాగే దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని అందించారు.

చెరువులో మునిగి వృద్ధుడు మృతి

ఎండపల్లి ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూరు గ్రామంలో శుక్రవారం జరిగిన విషాద ఘటనలో ఓ వృద్ధుడు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు.వెల్గటూరు పోలీసుల వివరాల ప్రకారం, కొండాపూరు గ్రామానికి చెందిన ఎలుక లస్మయ్య (68) తండ్రి కిష్టయ్య యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన దాని చర్యలో భాగంగా గేదెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 17 ఉదయం గేదెలను మేపేందుకు గ్రామ శివారులోని చెరువు వద్దకు వెళ్లిన వ్యక్తి రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టగా, శనివారం ఉదయం చెరువులో లస్మయ్య మృతదేహం కనిపించింది. బర్రెలు చెరువులోకి వెళ్లడంతో వాటిని తోలేందుకు నీటిలోకి దిగిన సమయంలో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.మృతుడి భార్య ఎలుక దేవేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్గటూరు పోలీస్ స్టేషన్ రక్షకభట అధికారి పులిచెర్ల ఉదయ్ కుమార్ పలు మీడియాలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

వేటగాళ్లను పట్టుకున్న ఫారెస్టు అధికారులు

నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త

మండలంలోని రామారం, మహేశ్వరం గ్రామాల శివారులో ఉన్న కంచెలో అక్రమంగా జంతువులను వేటాడుతున్న వేటగాళ్ల ముఠాను, నర్సంపేట ఫారెస్టు అధికారులు శనివారం పట్టుకున్నారు. దుగ్గొండి మండలం పెంచికలపేట,నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామాలకు చెందిన 8మంది వేటగాళ్లు అడవిపందులు, కుందేళ్లు, నెమళ్లను పట్టుకోవడానికి కంచెలో ఉన్న పలు ఏరియాలలో ఉచ్చులను వేశారు. ఇట్టి సమాచారం అందుకున్న ఫారెస్టు అధికారులు మధ్యాహ్నం వీరిని మాటు వేసి పట్టుకున్నారు.వీరి వళలో అడవిపంది పడగా దానిని ప్రాణాలతో పట్టుక ున్నారు. 8మంది ముఠా సభ్యులను సైతం అదుపులోకి తీసుకున్నారు. పులుచేరు రమేష్, పులుచేరు సాంబయ్య, పులుచేరు ఎల్లయ్య, పులుచేరు స్వామి, పులుచేరు రాజేందర్, పులుచేరు సమ్మయ్యలతో పాటు గిన్నెర రమేష్‌లను అదుపులోకి తీసుకున్నట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేయనున్నట్లు ఎఫ్‌ఆర్‌వో నరేష్ తెలిపారు. బీట్ ఆఫీసర్ వెంకన్న ఆధ్వర్యంలో ఈ ముఠాను పట్టుకున్నట్లు తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి ఈ ముఠా అడవిజంతువులతో పాటు పక్షులను వేటాడు తు న్నారని వీరికి జంతువులు పక్షులు దొరకని సమయంలో రాత్రి వేళల్లో వ్యవ సాయ బావుల వద్ద ఉన్న కరెంటు స్టాటర్లను దొంగలిస్తున్నట్లు తెలిసింది.

గ్రామాల్లో ఎల్ నినో పరిస్థితులపై అవగాహన కల్పించాలి...

వచ్చేవారం నుంచి గ్రామ సభలు నిర్వహించాలి...

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

వచ్చేవారం నుంచి గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి.. ఎల్ నినో పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా,అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎల్ నినో పరిస్థితులు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం (19న) కరీంనగర్ లో పర్యటించనున్నరని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, భూగర్భజల శాఖ అధికారులతో కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్షి ్మతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎల్ నినోను ఎదుర్కొనేందుకు అత్యవసర ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, లోటు వర్షపాతం వివరాలు తెలుసుకున్నారు.మండలంలో సాగు చేసే పంటల వివరాలు, నేల స్వభావం, భూగర్భ జలాలు, వర్షపాతం, వాతావరణ పరిస్థితులు, రైతుల వివరాలు పూర్తి నివేదికలతో సమావేశానికి రావాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎంతమంది ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపారో వివరాలు నమోదు చేయాలన్నారు. జిల్లాలో కూరగాయల సాగును ప్రోత్సహించాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. కూరగాయల సాగుకు అనుకూలంగా ఉన్న ఆయా మండలాల వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను వివరించి, కూరగాయలు, పండ్ల మొక్కల సాగు పెంచాలన్నారు. నీటిపారుదల శాఖ, పంచాయతీ, విద్యుత్, రెవిన్యూ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ సభల్లో గ్రామాల వారీగా సాంప్రదాయ పంటల వివరాలను నమోదు చేయాలన్నారు. నీరు లేకుంటే ఏ పంటలు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి ఉన్నారో.. వారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్షి ్మ, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవనాధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు పాల్గొన్నారు.



మానవీయ కోణంలో ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించాలి...

బాధితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ న్యాయం చేయాలి...

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను అధికారులు మానవీయ కోణంలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. బాధితులను గౌరవంగా కూర్చోబెట్టి వారి సమస్యలను ఓపికగా వింటేనే వారికి న్యాయం జరిగిందనే నమ్మకం కలుగుతుందన్నారువారి ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రతి అధికారి సున్నితంగా వ్యవహరించాలని సూచించారు.శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆడిషనల్ డీసీపీ వెంకటరమణతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ జిల్లాలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించగా, అనంతరం వివిధ శాఖల అధికారులు వారి శాఖల పరిధిలోని సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ల అమలు, అట్రాసిటీ కేసుల పురోగతి, విద్య, ఉపాధి, గురుకులాలు, గిరిజన సంక్షేమ కార్యక్రమాలపై సమగ్ర వివరాలను కమిషన్‌కు సమర్పించారు.సమీక్ష సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో శిక్షల శాతం (కన్విక్షన్ రేట్) పెంచేందుకు పోలీసులు నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, సకాలంలో ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. అట్రాసిటీ నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. తహసీల్దార్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఫిర్యాదులను అత్యంత సున్నితంగా, మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని సూచించారు. మూఢనమ్మకాల నిర్మూలనతో పాటు ఎస్సీ, ఎస్టీ హక్కులు, చట్టాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కులాంతర వివాహ ప్రోత్సాహకం, ఓవర్సీస్ విద్యా పథకం, స్కాలర్‌షిప్‌లు, ఎస్సీ, ఎస్టీ బాధితుల పరిహారం తదితర పథకాలకు సంబంధించిన పెండింగ్ నిధుల పూర్తి వివరాలను వెంటనే ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ కమిషనర్, కమిషన్‌కు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రితో సమావేశంలో ఈ అంశాలను ప్రస్తావించి పెండింగ్ నిధుల విడుదలకు కృషి చేస్తామని తెలిపారు.పీఎంఅజయ్ పథకం, అసైన్డ్ భూములు, ఎలోపీఎస్ వంటి పథకాల కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ఎంపీడీవోల పర్యవేక్షణలో సమర్థంగా అమలు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి నెల ఖిసివిల్ రైట్స్ డేఖి నిర్వహించి, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, తహసీల్దార్లు తప్పనిసరిగా హాజరై ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన చట్టాలు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి పెండింగ్ అంశాలను సమీక్షి ంచాలని సూచించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ ఔట్‌సోర్సింగ్ సొసైటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాల్లో సామాజిక న్యాయం తప్పనిసరిగా ప్రతిబింబించాలని అన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలవుతున్న విధానాన్ని ఆదర్శంగా తీసుకుని మిగిలిన మూడు పట్టణ స్థానిక సంస్థల్లో కూడా రూ.30 లక్షల యూబీఐ బీమా సదుపాయాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని, అర్హులైన బాధితుల వివరాలను వెంటనే సేకరించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన సాంప్రదాయ వృత్తిదారులను గుర్తించి శిక్షణ, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) ప్రహరీ గోడలతో సహా అవసరమైన మౌలిక వసతుల నిర్మాణాన్ని సంతృప్తి స్థాయిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా యంత్రాంగం పనితీరును అభినందించిన బక్కి వెంకటయ్య, కరీంనగర్ అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, విద్య, ఉపాధి, జీవనోపాధి అంశాల్లో మరింత చొరవతో పనిచేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ కమిషన్ సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.పెండింగ్ నిధుల పూర్తి వివరాలను నిర్ణీత సమయంలో కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో ఎస్సీ, ఎస్టీ చట్టాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు.జిల్లా మండల స్థాయి అధికారులు ఎస్సీ ఎస్టీల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కమిషన్ సూచించిన మేరకు పెండింగ్ నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నిర్ణీత సమయంలో కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. విద్య, ఉపాధి, సంక్షేమం, జీవనోపాధి, గురుకుల విద్యాసంస్థల బలోపేతం, ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్షి ్మనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, ఎస్సీ డెవలప్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ భాగ్యలక్షి ్మ, డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిలో దూసుకుపోతున్న బీర్‌పూర్ మండలం..

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో మారుతున్న గ్రామాల రూపురేఖలు

కమ్మునూరు గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కమ్మునూరు గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లే రహదారి అభివృద్ధికి ముందడుగు పడింది. 10 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఆయన భూమి పూజ చేసి పనులను అధికారికంగా ప్రారంభించారు.బీర్ పూర్ మండల అభివృద్ధి ప్రదాతగా మారిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అకుంఠిత చొరవ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం వల్లే



నేడు మండలంలోని పల్లెల రూపురేఖలు వేగంగా మారుతున్నాయి. గ్రామాల సమగ్ర వికాసానికి, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నాయకత్వంలో బీర్పూర్ మండలం నేడు ప్రగతి పథంలో దూసుకుపోతోందని స్థానిక ప్రజాప్రతినిధులు కొనియాడారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక క్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు కేటాయించడం ఆయన భక్తిభావానికి, ప్రజా సేవకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమునూర్ గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్, ఉప సర్పంచ్ తరాల మల్లేశం,ఎంపిడిఓ భీమేష్, ఎమ్మార్వో సుజాత, పాక్స్ చైర్మన్ నవీన్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నరేందర్, రామకిష్టు గంగాధర్ పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు రంగు లక్ష్మణ్, రాజగోపాల్ రావు ,చిక్రం మారుతి, సాగర్, సతీష్, నర్సయ్య, సుశీన్, హరీష్, శ్రీలత రాజకుమార్, మాజీ సర్పంచ్ బండెల మరియ రాజేశంతో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , కాంగ్రెస్ ప్రభుత్వానికి కమ్మునూరు గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

డీజిల్ విచారణకు మరో వారం గడువు...?

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కొన్ని సంవత్సరాల పాటు నిరాటంకంగా సాగిన డీజిల్ బిల్లుల కుంభకోణంపై సామాజిక కార్యకర్త, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అమీర్ వేసిన ఆర్టీఐ విచారణ తుది దశకు చేరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు... కొన్ని నెలలుగా సాగుతున్న విచారణ చివరికి వచ్చినట్టు, శనివారం వరంగల్ రీజినల్ డైరెక్టర్ వద్ద జరిగిన విచారణలో మరో వారం రోజులు చివరి అవకాశంగా ఇచ్చినట్టు మహమ్మద్ అమీర్ తెలిపారు. నగర పాలక సంస్థలో ఊహించని స్థాయిలో డీజిల్ బిల్లుల కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ గతంలో ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారం ద్వారా వెలుగులోకి వచ్చిన విషయాలను తెలుపుతూ చర్యలు తీసుకోవాల్సిందిగా మహమ్మద్ అమీర్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.వచ్చిన అధికారులు కార్పొరేషన్ కమిషనర్ సంతకాలు లేకుండా వివరణ ఇవ్వడంతో రీజనల్ డైరెక్టర్ వాటిని తిరస్కరించారని ఆయన తెలిపారు.కార్పొరేషన్ లో జరిగిన కుంభకోణంపై పూర్తి నిజానిజాలు బయటపెట్టే వరకు నగరవాసిగా తన పోరాటం కొనసాగుతుందనీ స్పష్టం చేశారు....

వర్షాల కోసం కప్పతల్లి పూజ

జూలపల్లి,ప్రభాతవార్త:

కాచాపూర్ గ్రామంలో రైతులు సుభిక్షంగా ఉంటేనే రాజ్యం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందనే పరమసత్యాన్ని చాటుతూ,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలనే సత్సంకల్పంతో శనివారం సాంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆట ఆడటం ఒక చక్కటి శుభపరిణామం. గ్రామీణ సంస్కృతికి,వ్యవసాయ ఆధారిత జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఇటువంటి ప్రాచీన సంప్రదాయ పద్ధతులను నేటి ఆధునిక కాలంలోనూ నాయకులు స్వయంగా పాటించడం ప్రజల్లో ఒక సరికొత్త ఆశను, ఉత్సాహాన్ని నింపింది.వర్షదేవుడిని కరుణించమని వేడుకుంటూ గ్రామాల్లో కప్పతల్లి పూజలు చేయడం, ఒక కర్రకు కప్పను కట్టి పసుపు,కుంకుమలతో అలంకరించి ఇండ్ల ముందుకు తీసుకువెళ్లడం,మహిళలు దానిపై నీళ్లు చల్లి ఆశీర్వాదాలు తీసుకోవడం మన సంస్కృతిలో ఒక భాగం. ఈ క్రతువులో



సామాన్యులతో కలిసిపోయి నాయకులు ఆ కప్పతల్లి కావిడిని భుజానకెత్తుకుని నృత్యం చేస్తూ గ్రామంలో ఊరేగడం అక్కడి ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.నేలతల్లి పచ్చగా ఉండాలని,అన్నదాతల కళ్లల్లో ఆనందం చూడాలనే తపనతోనే తాము ఈ సాంప్రదాయ వేడుకలో పాల్గొన్నామని, ప్రకృతి వైపరీత్యాలు తొలగిపోయి సకాలంలో వర్షాలు కురవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నామని నాయకులు తెలిపారు.దేశానికి వెన్నెముక అయిన రైతు సంతోషంగా ఉంటేనే సమాజం మొత్తం ప్రశాంతంగా ఉంటుందని,కాబట్టి వ్యవసాయానికి అన్ని విధాలా అండగా నిలవడమే తమ ప్రథమ కర్తవ్యమని వారు స్పష్టం చేశారు.ఆధునిక కాలంలో సాంకేతికత ఎంత పెరిగినా, వర్షాల కోసం కాలం వైపు చూసే రైతుల నమ్మకాన్ని, పాత పద్ధతులను గౌరవించడం అందరి బాధ్యత అని ఈ కార్యక్రమం నిరూపించింది. నాయకులు స్వయంగా బురదలోకి దిగి, సంప్రదాయ నృత్యాలు చేస్తూ రైతుల కష్టసుఖాలలో మేమున్నామనే భరోసా కల్పించడం ఒక గొప్ప విషయంగా చెప్పుకోవచ్చు. ఈ వేడుకను చూసిన గ్రామ పెద్దలు సైతం నాయకుల చొరవను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో ఖచ్చితంగా మంచి వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి, రైతుల ఇండ్లు సిరిసంపదలతో తులతూగుతాయని హర్షం వ్యక్తం చేశారు.ఎంతో కోలాహలంగా,భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కప్పతల్లి ఆట రైతాంగానికి నైతిక బలాన్ని ఇవ్వడమే కాకుండా,మన మూలాలను,సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను అందరికీ మరోసారి గుర్తుచేస్తూ సాగిన ఒక అద్భుతమైన మరియు చక్కటి వార్తగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంట కావేరి కిషోర్,ఉప సర్పంచ్ దాడి మనోహర్,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వచ్ఛ కమలాపూర్" కోసం శ్రమదానం!!

పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత సర్పంచ్ పబ్బు సతీష్

కమలాపూర్: ప్రభాత వార్త

గ్రామాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ పిలుపునిచ్చారు.!!"స్వచ్ఛ కమలాపూర్" లక్ష్యంతో ప్రతి వారం నిర్వహిస్తున్న "ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం" కార్యక్రమంలో భాగంగా శనివారం 11వ వారంగా 13వ వార్డులో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులోని మురుగు కాలువలు, ప్రధాన రోడ్లు, సందుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అదేవిధంగా దోమల నివారణకు చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుధ్య పరిరక్షణ ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ "మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, అదేవిధంగా మన చుట్టుపక్కల పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రభుత్వం ఒక్కటే కాదు, గ్రామస్తులందరి సహకారంతోనే మన గ్రామం పరిశుభ్రంగా ఉంటుంది. ప్రతి ఒక్కరు పారిశుధ్యాన్ని తమ బాధ్యతగా భావించి, చెత్తను చెత్తకుండీలలోనే వేయాలి. వారంలో ఒక గంట సమయం కేటాయించి శ్రమదానంలో పాల్గొంటే మన ఊరు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు సభ్యుడు పుల్ల శ్రీనివాస్, ఇతర వార్డు సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ తో పాటు పలువురు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొని శ్రమదానంలో పాల్గొన్నారు.



అంతోటి కనకమ్మ దశదిన కర్మలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కుటుంబ సభ్యులను పరామర్శించి కనకమ్మకు

నివాళులర్పించిన ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావు

కామేపల్లి, జూలై 18 ప్రభాత వార్త:

కామేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య తల్లి అంతోటి కనకమ్మ దశదిన కర్మ కార్యక్రమం శనివారంకామేపల్లి లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావు హాజరై దివంగత కనకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతోటి అచ్చయ్యతో పాటు కుటుంబ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కనకమ్మ సాదాసీదా జీవనశైలితో పాటు విలువలను కాపాడిన ఆదర్శ మహిళగాకొనియాడారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని కోరారు. కష్టకాలంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు కుటుంబానికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, సామ మోహన్ రెడ్డి, కాట్రాల రాంబాబు,శెట్టి శ్రీనివాస్,వడియాల కృష్ణారెడ్డి,మల్లెంపాటి శ్రీనివాసరావు, కన్నమాల రాంబాబు,గండమాల చందర్ రావు, జల్లి రాములు, మేదర శ్రీనివాస్,అంగడాల నరేష్,పుచ్చకాయల బాబు, అజ్మీరా రాజు, కంపసాటి సురేష్,నాగండ్ల లక్ష్మణ్ చౌదరి,గోకర ఉపేందర్,బొంగాని కృష్ణ రమేష్,పెరుగు రాము, అనంతరాములు, గ్రామస్తులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మండలవాసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. కనకమ్మ మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.





గంగమ్మతల్లి దేవాలయంలో చోరీ హుండీ

పగలగొట్టి రూ.5౦ వేలు నగదు అపహర

నేలకొండపల్లి, జూలై 18 ప్రభాతవార్త:

భైరవునిపల్లి గ్రామం లోని గంగమ్మతల్లి దేవాలయంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. దేవాలయం హుండీని ఎత్తుకెళ్లి, అందులోని నగదును అపహరించారు. సదరు దొంగలు దేవాలయం



గర్భగుడి తలుపుల తాళాలను కట్టర్లతో కట్ చేసి లోపలికి ప్రవేశించి హుండీని ఎత్తుకొని వెళ్లి కొద్ది దూరం లోని నిర్మానుష్య ప్రదేశంలో హుండీ నీ పగలగొట్టారు. భక్తులు సమర్పించిన హుండీలోని దాదాపు రూ.50వేలు నగదు చోరీకి పాల్పడి ఉండవచ్చునని స్థానికులు చెబుతున్నారు.శనివారం తెల్లవారుజామున పొలం పనుల నిమిత్తం వెళ్తున్న ఓ రైతుకు దారిలో పగలగొట్టి ఉన్న హుండీని చూసి గ్రామస్థులకు సమాచారం అందించాడు. దేవాలయం హుండీ చోరీ విషయమై ఆలయ కమిటీ వారు నేలకొండపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యధిక మద్యం సేవించిన ఇద్దరికీ 2 రోజులు జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, జూలై 18 ప్రభాతవార్త:

అధికంగా మద్యం సేవించిన ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ శనివారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా... పూసగూడెం సుబ్బనపల్లి కి చెందిన పద్దాం నవీన్ అధికంగా 250 శాతం మద్యం సేవించి పాల్వంచ రూరల్ పోలీసులకు గత నెల 29న పెద్దమ్మ గుడి దగ్గర పట్టుబడ్డాడు. పాల్వంచ రూరల్ ఎస్సై బి. సురేష్ కేసు నమోదు చేసుకుని కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. రెండవ కేసులో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ జి.ప్రవీణ్ కుమార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర వాహన తనకి చేయుచుండగా ఇల్లందు లక్ష్మీ నగర్ కు చెందిన బెల్లం మధు కుమార్ అధికంగా 314 శాతం మద్యం సేవించి గత నెల 28న పట్టుబడ్డాడు. ఇద్దరు కోర్టులో నేరము ఒప్పుకున్నందున ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి గారు తీర్పు చెప్పారు. పాల్వంచ రూరల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ పిసి ఏ .మోహన్ బాబు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ అహ్మద్ పాషా సహకరించారు.

తక్కువ ధరలో బంగారం పేరుతో రూ.85.70 లక్షలు మోసం చేసిన అంతర్రాష్ట్ర నేరగాళ్లు అరెస్ట్

కీలక ఆధారాలు స్వాధీనం సింగరేణి సీఐ ఎన్.సాగర్ వెల్లడి

కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం లో తక్కువ ధరలో బంగారం పేరుతో రూ.85.70 లక్షలు మోసం చేసిన అంతర్రాష్ట్ర నేరగాళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి కీలక ఆధారాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.సాగర్ శనివారం తెలిపారు.ప్రజలకు తక్కువ ధరలో బంగారం ఇప్పిస్తామని నమ్మబలికి భారీ మొత్తంలో నగదు వసూలు చేసి పరారైన ఇద్దరు అంతర్రాష్ట్ర మోసగాళ్లను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.మండల పరిధిలోని బాసిత్ నగర్ గ్రామానికి చెందిన బానోత్ సాయికుమార్,నారాయణప్ప గురప్ప,ఆనంద రెడ్డి,హరి ప్రసాద్, బోగా లక్ష్మీ నారాయణ బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం కు చెందిన వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.ప్రధాన నిందితుడు గురప్ప గతంలో వివిధ రాష్ట్రాల్లో ఉద్యోగాలు, భూములు,తక్కువ ధరలో బంగారం ఇప్పిస్తానని చెప్పి మోసాలకు పాల్పడిన చరిత్ర కలిగిన వ్యక్తి అని ఖమ్మం జిల్లాకు వచ్చి బోగా లక్ష్మీ నారాయణ అనే నకిలీ పేరుతో అయ్యప్ప స్వామి మాల ధరించి ఆధ్యాత్మిక వ్యక్తిగా గ్రామాల్లో పరిచయం పెంచు కున్నాడని తెలిపారు.కెప్టెన్ బంజర గ్రామం కేంద్రంగా పూజలు,అన్నదానాలు, పడిపూజలు, శబరిమల యాత్రలు, ఏడు పాయల యాత్రలు వంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల విశ్వాసాన్ని సం పాదించాడని అనంతరం తన డ్రైవర్ సహాయకుడైన బానోత్ సాయికుమార్‌తో కలిసి 2026 ఫిబ్రవరి నెల నుండి తక్కువ ధరలో బంగారం ఇప్పిస్తామని చెప్పి ప్రజల వద్ద నుండి భారీ మొత్తంలో నగదు వసూలు చేశాడని వివరించారు.మొదట కొంతమందికి డబ్బులు తిరిగి ఇచ్చి నమ్మకం పెంచి, ఆ తర్వాత పెద్ద మొత్తాల్లో నగదు సేకరించి ఇద్దరూ పరారయ్యారని పేర్కొన్నారు.బాధితులు,మోసపోయిన వారు కామేపల్లి మండలం,పరిసర ప్రాంతాలకు చెందిన 18 మంది బాధితుల నుండి మొత్తం రూ.85,70,000/ వసూలు చేసినట్లు నిందితులు వెల్లడించారని సిఐ సాగర్ తెలిపారు.వసూలు చేసిన డబ్బును అయ్యప్ప పడి పూజలు, అన్నదాన కార్యక్రమాలు, శబరిమల, ఏడుపాయల తదితర యాత్రలు, స్థానిక దేవాలయ ఉత్సవాలు, ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠ,గ్రామస్తులకు అప్పుల రూపంలో సుమారు రూ.10.50 లక్షలు ఇవ్వడం, విలాసవంతమైన జీవనం, గోవా పర్యటనలు, పాత అప్పులు తీర్చడం వంటి అవసరాలకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.నిందితులు మైనర్ బాలికను తమ వెంట తీసుకెళ్లిన ఘటనపై కల్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలుసుకుని, బాలికను తిరిగి కల్లూరులో దింపి, బాసిత్ నగర్ కు వచ్చి వెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.కారు, మొబైల్ ఫోన్ లు, బోగా లక్ష్మీ నారాయణ పేరుతో ఉపయోగిస్తున్న నకిలీ ఆధార్ కార్డు ను స్వాధీనం చేసుకోవడం జరిగింద న్నారు.ప్రధాన నిందితుడు గురప్ప కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వివిధ పేర్లతో సంచరిస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని,తక్కువ ధరలో భూములు ఇప్పిస్తానని,తక్కువ ధరలో బంగారం ఇప్పిస్తానని చెప్పి అనేక ప్రాంతాల్లో కోట్ల రూపాయల మేర ప్రజలను మోసం చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు.గతంలో జైలు శిక్ష కూడా అనుభవించినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు.ప్రజలు తక్కువ ధరలో బంగారం, భూములు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తులను నమ్మి డబ్బులు ఇవ్వకూడదని,అలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా ఆఫర్లు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సిఐ సాగర్ కోరారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో నేరగాళ్ల అరెస్టు వివరాలను సిఐ సా గర్ వెల్లడించిన ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

